# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 30, జనవరి 2025 | 16 పేజీలు


## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..



16లో..

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

2 లో..




# వరంగల్‌లో ఉగ్ర కదలికలు?

**చెన్నై ఎయిర్ పోర్టులో పోలీసులు అదుపులో జక్రియా**

**జక్రియా శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు సమాచారం**

**25న శ్రీలంక కు వెళుతుండగా పోలీసుల అదుపులోకి?**

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త : వరంగల్ లో ఉగ్రవాదుల కదలికలు ఉన్నట్లు తెలుస్తోంది... ఇన్నాళ్లు ఈ విషయాన్ని నిఘా వర్గాలు గుర్తించాయా? పోలీసులకు తెల్సి ఈ విషయంపై ఎందుకు మౌనం వహించారు? నక్సల్స్ కదలికలపై కన్నేసిన ఇంటిలిజెన్స్ విభాగంకు ఉగ్రవాదులు కదలికలపై ఎందుకు దృష్టిని సారించలేదు. వరంగల్ లోని వారికి ఉగ్రవాదులతో లింకులు పెట్టుకొనే నెట్ వర్క్ లేదనుకొన్నారా? ఇలాంటి ఎన్నో శేష ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. వరంగల్ కు చెందిన జక్రియాను చెన్నై ఎయిర్ పోర్ట్ లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం తెలుస్తోంది.దీనితో వరంగల్ జాతీయ స్థాయిలో మరోసారి చర్చనీయాంశంగా మారింది. అంతే గాక వరంగల్ నగరంలో కలకలం రేపుతోంది.పాకిస్తాన్ తీవ్రవాదులతో సంబంధాలు ఉన్నాయనే అనుమానంతో వరంగల్ లోని జానిపీరీలకు చెందిన జక్రియా చెన్నై ఎయిర్ పోర్ట్ లో పోలీసులు అదుపులోకి తీసుకోవడం హాట్ టాపిక్ గా మారింది.జక్రియా కొంత కాలంగా వరంగల్ నగరంలోని శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది.

## గురువు స్థితిగతులు తెలిసిన గురువు...

గురు దేవో భవ అనే సత్యాన్ని గ్రహించిన జ్ఞానీ ..

దేశ భవిష్యత్ గురువు చేతుల్లో ఉంది అని నమ్మిన వ్యక్తి..

గురువు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుంటుంది అన్న మనిషి...

అనతికాలంలోనే 'కూడా' ను చదివిన వ్యక్తి..

సుందర్ రాజ్ కుటుంబం రాజకీయ నేపథ్యం..

కానీ గురువును నమ్మిన వ్యక్తి.



2లో

హన్మకొండ బ్యూరో, జనవరి 29.(ప్రభాత వార్త ): గురువుల స్థితి గతులు తెలిసిన గురువు.దేశ భవిష్యత్ గురువు ల చేతుల్లో ఉంటుంది అని నమ్మిన వ్యక్తి.గురుదేవో భవ అనే సత్యాన్ని గ్రహించిన వ్యక్తి .గురువు సంతోషంగా ఉంటేనే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందు తుంది అనే విషయం తెలుసుకున్న మహ మనిషి. సుందర్ రాజ్ ది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం అయినప్పటికీ గురువు లు అంటే గౌరవం ఉన్న వ్యక్తి. రాబోయే టీచర్స్ ఏం ఎల్ సి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడానికి సిద్ధం అయ్యారు. ఈ సందర్భంగా వార్త దినపత్రిక హన్మకొండ ప్రతినిధి తో ఆయన మాట్లాడుతూ గురువులపై తనకు ఉన్న గౌరవం ,వారి స్థితి గతులు పై వారికి కావలిసి అవసరాల దృష్ట్యా ఆయన మాట్లాడారు.

ప్రతీ విద్యార్థీ నూతన

## ఆవిష్కరణలదిశగా ఎదగాలి



16లో..

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రతీ విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ మీద అవగాహన కలిగి నూతన ఆవిష్కరణల దిశగా టెక్నాలజీని ఉపయోగించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. ఎడోద్వాజ సంస్థ వ్యవస్థాపకుడు, సిఈఓ మధులాష్ బాబు నేతృత్వంలో ప్రారంభమైన ఫ్లో బస్సు (ఫ్యూచర్నిక్ ల్యాబ్ ఆన్ వీల్స్) కలాం స్ఫూర్తియాత్ర బుధవారం జనగామ జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల/ కళాశాలకు చేరుకుంది.



2 లో..

## జోరుగా అక్రమ ఇసుక రవాణా

కందకాలను లెక్కచేయని ఇసుకాసూరులు

రెవిన్యు యంత్రాంగం తీయించుడు, ఇసుకాసూరులు పూడ్చుడు

ట్రాక్టర్ల తాకిడితో డొంకదారి బురదమయం

పోలాలకు వెళ్ళేందుకు ఇబ్బందులు పడుతున్న రైతులు

ఇది ఆకేరువాగు బ్రహ్మణకొత్తపల్లి డొంకదారి పరిస్థితి

నెల్లికుదురు,జనవరి 29, ప్రభాతవార్త: మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా జరుగుతుంది. అక్రమ ఇసుకాసూరులను అడ్డుకునేందకు వెళ్ళిన అధికారులపై తిరుగబడిన సంఘటన గతంలో మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఐనా అధికారులు అక్రమ ఇసుక రవాణాను నివారించేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారులు అక్రమ ఇసుక అడ్డుకునేందుకు ఏలాగైతే సర్వా ప్రయత్నాలు చేస్తున్నారో, దానికి తగ్గంటుగానే ఇసుకాసూరులు అక్రమ ఇసుక దందాను కొనసాగించడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

# గురువు స్థితి గతులు తెలిసిన గురువు...

మొదటిపేజీ తరువాయి

**టీచర్ కు ఆర్థిక స్వేచ్ఛ**

ఉపాధ్యాయుడు ఆర్థికంగా బలోపేతం గా ఉంటేనే తరగతి గదిలో విద్యార్థులకు సరిగ్గా బోధన జరుగుతుంది అన్నారు. దేశానికి కావల్సిన సై నికులను, దేశాన్ని పాలించే నాయకులను , ఒక డాక్టర్, ఒక సై ంటిస్ట్ ను తయారు చేయగలుగుతారు. తరగతి గదిలో విద్యార్థులకు సరిగ్గా బోధన చేయాలంటే ముందుగా టీచర్ ఆర్థికంగా బలోపేతం



చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి అన్నారు.

**పాత పెన్షన్ విధానం మళ్ళీ అమలుకు నోచు కోవాలి ..**

పాత పెన్షన్ విధానం తో కుటుంబ భద్రత వుంటుందన్నారు. రిటైర్ అయ్యాక స్వేచ్ఛగా బతక వచ్చనే నమ్మకం కల్గుతుంది అన్నారు.తన పిల్లల భవిష్యత్ కు ప్రణాళికలు రూపొందించింది ధైర్యం గా ఉద్యోగ బాధ్యత నిర్వర్తించే అవకాశం ఉంది అని అన్నారు.

**రైల్వేస్ లో ఉచిత ప్రయాణం**

ప్రతి టీచర్ కు రైల్వే లో ఉచిత ప్రయాణం చేసేటట్టు చట్టం తీసుక రావాలి అన్నారు. వేరే ఉద్యోగులకు ఉచిత ప్రయాణం మాదిరిగా టీచర్ కూడా ప్రయాణం చేసేటట్లు పాస్ లు మంజూరు చేయాలని అన్నారు.

**టీచర్స్ గ్రేటెడ్ కమ్యూనిటీ**

సైనికులకు ఏవిధంగా అయితే అందరు ఒకే చోట వుండి అన్ని అక్కడే సమకూరే విధంగా ఒక గ్రెటెడ్ కమ్యూనిటీ మాదిరిగా టీచర్స్ కమ్యూనిటీని ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. ఏ అవసరం ఉన్న అక్కడే సమకూరే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**అందరికీ ఒకే వేతనం..**

ఒకే డి ఎస్ సి ద్వారా టీచర్ రిక్రూట్ మెంట్ చేసుకొని రక రకాల పద్ధతుల్లో విధుల్లోకి తీసుకోవడం సరి కాదు అన్నారు.

**ఉచిత ఆరోగ్య బీమా**

టీచర్ కు ఆరోగ్య బీమా పాలసీ సెపరేట్ గా ఉండాలి అన్నారు. ఉపాధ్యాయుడు ఆరోగ్యంగా ఉంటేనే తరగతి గదిలో విద్యార్థులకు సరిగ్గా బోధన చేయగలుగుతారు. వైద్యం ఆర్థిక భారం కాకూడదు అన్నారు.

**కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ గా : సుందర్ రాజ్...**

కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ గా చేసింది కొంత కాలం అయిన వరంగల్ మహా నగరాన్ని మొత్తం చదివాడు.. వరంగల్ నగరం సుందరీకరణ ,యువతకు ఉద్యోగావకాశాలు,మధ్య తరగతి ఉద్యోగులకు ఒక మంచి ఇంటి కల ప్రణాళిక, తదితర అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. ఉన్న కాస్త కొంత సమయం లో నగరం అభివృద్ధి కె అరట పడ్డాడు. ప్రస్తుతం ఆయన ప్రణాళికలు కొంత తాత్కాలికంగా వాయిదా పడిన,సాధ్యమైనంత ఎక్కువగా అధికారులకు సూచనలు చేస్తున్నారు. ఇసుక ప్రాంతం దుబాయ్ నేడు ప్రపంచ యాత్రికులను ఆకర్షించింది అలాంటిది వరంగల్ నేచరల్ సోర్సు ఉన్న ప్రదేశం, హిస్టారికల్ ప్రాంతం . ఎంతో అభివృద్ధి చేయచ్చు అన్నారు.



ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించే విధంగా చేయచ్చు అన్నారు. కొంత కాలం పాటు పని చేసిన నాకు టీచర్స్ ఎం ఎల్ సి ఎన్నికల్లో గెలిస్తే టీచర్ ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి అని అన్నారు. గతంలో టీచర్ గా ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చారు.ఇప్పుడు టీచర్ స్థితి గతులు తెలిసిన గురువు ను నేనూ ,నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని వార్త దినపత్రిక తో తన అనుభవాలను పంచుకున్నారు.

**కుటుంబ నేపథ్యం..**

10 మంది సంతానం లో చివరి వాడు.ప్రాథమిక విద్య హన్మకొండ లో చదివి ఉన్నత చదువులకు హైదరాబాద్ లో పూర్తి చేశాడు. ఆయన చిన్నాన మాచర్ల సత్యనారాయణ అప్పటి టీడీపీ ప్రభుత్వం లో కాబినెట్ ట్రాన్స్ పోర్ట్ మంత్రిగా పని చేసారు. తెలంగాణ ఉద్యమ నేత జయ శంకర్ సలహాతో వరంగల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు.వారి కుటుంబం లో ఉన్నత చదువులు లతో పాటు ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నారు. తాను జన్మించిన గ్రామం లో పెద విద్యార్థులకు స్కూల్ ఫీస్ లు కట్టి చదివించేవారు.

# వరంగల్‌లో ఉగ్ర కదలికలు...?

మొదటి పేజీ తరువాయి..

తీవ్రవాదులతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న జక్రియా ఈనెల 25న శ్రీలంక కు వెళుతుండగా పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. జక్రియాకు కొన్నేళ్లుగా పాకిస్తాన్ తీవ్రవాదులో సంబంధాలు పెట్టుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా జక్రియకు శ్రీలంకకు పోవాల్సి న అవసరమేంటి ? అక్కడకు వెళ్లి ఎవ్వరిని కలువాలనుకొన్నాడు.

ఎం పని మీద వెళ్ళాడు.తిరిగొచ్చి ఎం చేశా వాడు అనే అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కాగా, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. వరంగల్ పోలీసులు జక్రియా పుట్టు పూర్వోత్తరాలను తెలుసుకొనే పనిలో పడ్డారు. వరంగల్ లో జక్రియా ఎవ్వరి,ఎవరితో సత్స బంధాలు కొనసాగించాడు. మరెవ్వరితో నిత్యం మొబైల్ లో మాట్లాడారు. ఇంకా జక్రియా కాక వరంగల్ లో మరెవ్వరైన ఉన్నారా? జక్రియా ఒక్కరే వరంగల్ ఉండి ఉగ్ర సంబంధాలు కొనసాగించే నెట్ వర్క్ ను కలిగి ఉన్నాడా? ఇంకా ఎవ్వరెవ్వరు ఉండి ఉంటారనే కోణంలో పూర్తి స్థాయిలో వరంగల్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అసలు జక్రియా కు ఉగ్ర సంబంధాలు కలిగి ఉన్నాయా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**జక్రియా నేపథ్యం**

జమతే ముస్లిమీన్ జాతీయ అధ్యక్షుడుగా జక్రియా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా స్వస్థలం కాగా 25 సంవత్సరాల క్రితం వరంగల్ కు వచ్చి స్థిరపడ్డారు. వరంగల్లో జాన్ ఫీరిల్ వద్ద ఉంటున్నారు.వరంగల్ అండర్ బ్రిడ్జి సమీపంలో రాయల్ బావర్చి బిర్యాని పాయింట్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు.ఇద్దరు భార్యలు.. తొమ్మిది మంది సంతానం కలిగి ఉన్నారు. మూడో భార్యను చేసుకుందామని ప్రయత్నించినప్పటికీ ఇద్దరు భార్యలు వ్యతిరేకించడంతో వెనక్కి తగ్గారు. ఈనెల 25న ఖలీఫా ఎన్నిక కోసం శ్రీలంకకు వెళుతుండగా మద్రాస్ ఎయిర్ ఫోర్ట్ లో అరెస్ట్ చేశారు. దీంతో ఉగ్రవాదుల కదలికలపై తెలంగాణ పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు సమాచారం....

## ప్రపంచంలో జ్ఞానాని కంటే గొప్పది లేదు



*దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త*

సమాజంలో జ్ఞానాని కంటే గొప్పది లేదని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఐపిఎస్ అన్నారు.మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం సేరో పలకరింపు పలకరింపు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మంద శ్యామ్ తల్లి మంద సుశీల మృతి చెందారు.కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేరోస్ ప్రతి నిరుపేదకు అండగా ఉంటుందన్నారు.ఆపదలో ఉన్నవారికి స్వేరోస్ మనోధైర్యం కల్పించి అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, చింతం సదానందం, మాజీ ఎంపీపీ కట్ల కోమలభద్రయ్య, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, బిఆర్ఎస్ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, స్వేరోస్ పుల్ల కిషన్, సుభద్ర శ్యామ్, సుకినె రాజేశ్వర్ రావు, మేరుగు రాంబాబు, మోర్తాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టివ్యాధిపై అవగాహన సదస్సు

*దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త*

సమాజంలో కుష్టి వ్యాది గ్రస్తులను చేరదీసి మనోధైర్యం కల్పించాలని డిప్యూటి పారామెడికల్ అధికారి జయరాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుదవారం కుష్టివ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టివ్యాధిపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. అంగన్‌వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు కలిసి కుష్టివ్యాధిపై అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. రాకేష్, హెల్త్ ఎడ్యూకేటర్ వసంత, హెచ్ఈవో సాంబయ్య, సీహెచ్‌వో సలోమి, పిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్ట్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.





# జోరుగా అక్రమ ఇసుక రవాణా

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో ఇటీవల కాలంలో ఇసుక రవాణాను నిరోధించడానికి రెవిన్యు యంత్రాంగం ఆకేరువాగులోకి ట్రాక్టర్లు దిగకుండ కందకాలు కొట్టించారు. అట్టి కందకాలను ఇసుకాసూరులు పూడ్చివేశారు, యధావిధిగా అక్రమ ఇసుకరవాణా కొనసాగిస్తున్నారు.ఐతే ఇక్కడే ప్రజలు అశ్చర్య పోతున్నారు..? అధికారులు కందకాలు తీయిస్తే ఎంత ధైర్యం ఉంటే ఇసుకాసూరులు కందకాలను పూడ్చుతారనేది అందరికి ఓ ప్రశ్నగా మిగిలింది.అధికారులకు కందకాలు పూడ్చినవారు ఎవ్వరో తెలియదా..? ఏఏ ట్రాక్టర్లు ఈ ఇసుక దొంగతనానికి పాల్పడున్నాయో తెలియదా, తెలిసినా ఎందుకు ట్రాక్టర్ల ఇసుక రవాణా చేయకుండా నిరోధించలేకపోతున్నారని ప్రజలు అడుగుతున్నారు.

**ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయని,ఇసుకాసూరుల ప్రణాళికలు**

ప్రభుత్వ పథకాలు లేనప్పుడే అక్రమ ఇసుక రవాణా పరిస్థితి అలా ఉంటే,నేడు ప్రభుత్వం ఇవ్వబోతున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను రవాణా నేను చేస్తానంటే,నేను చేస్తానంటూ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు వచ్చిన లబ్దిదారుల వద్దకెళ్ళి అడ్వాన్సులు సేకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.మరికొందరైతే ప్రస్తుతం ఇసుకను నడిపిస్తున్న ట్రాక్టర్ల ఓనర్లే కేవలం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తరలించడంకోసం తనకు ఉన్న ట్రాక్టర్లు కాకుండా,మరో ట్రాక్టర్లను కొని నడిపించి రెండు చేతుల సంపాదించాలనే లక్ష్యంతో ఉన్నట్లు బహిర్గతంగా ట్రాక్టర్ల నిర్వాహకులే చర్చించుకుంటుండటంతో చర్చనీయాంశంగా మారింది.

**తూతూ మంత్రంగా జరిమానాలు**

ఇసుకను అరికట్టాల్సిన మైనింగ్ అధికారులు మండలంలో ఏనాడు కన్పించలేదని,కేవలం రెవిన్యు,అంతకు ముందు పోలీసువారు పట్టుకున్న ట్రాక్టర్లకు అరకొర జరిమానాలు విధించడంతో,ఇసుకా సూరులు జరిమాలు చెల్లిస్తూ అట్టి డబ్బులు పూడ్చుకోవడానికి మరింత ఎక్కువ ఇసుక దందా కొనసాగిస్తున్నారని,ఇంతకు ఇసుకను నియంత్రించే అధికారులు మైనింగ్,రెవిన్యు,పోలీస్‌లు లా ఎవ్వరు...ఎవ్వరు ఈ వ్యవస్థను అరికట్టెదని,ఇసుకను దొంగతనంగా రవాణా చేయడానికి ట్రాక్టర్లు అతివేగంతో ఏ ప్రమాధాలు పొంచి ఉన్నాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**ట్రాక్టర్ల తాకిడికి రైతుల ఇబ్బందులు**

ఆకేరువాగు పరివాహక ప్రాంతంలోని పంటచేన్లకు వెళ్ళడానికి ఉన్నటువంటి దొంకదారిల్లో ఇసుక ట్రాక్టర్లు నీటితో కూడిన ఇసుకను తరలిస్తుండంతో,మట్టిరోడ్డంతా బురధమయంగా మారి,నేడు ఎండాకాలం సమయంలో కాలినడుకను అనుకూలంగా లేకపోవడంతో పంటచేన్లకు ఏ విదంగా వెళ్ళాలని రైతులు వాపోతూ బుధవారం 'ప్రభాతవార్త'తో బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన రైతులు బొల్లు రమేష్,తాళ్ళ శ్రీపాల్‌రెడ్డి,ఒల్లాద్రి వెంకన్న,ఒల్లాద్రి వేణు,తాళ్ళ వెంకట్‌రెడ్డి,తాళ్ళ ఆదిరెడ్డి,బొల్లు మురళిలు మాట్లాడుతూ....అధికారులకు అనేకసార్లు చెప్పాం,ఐనా రోజురోజుకు ఇసుక రవాణా పెరుగుతుందే తప్పా,తగ్గడం లేదు,మేము పంట చెండ్లకు ఈ బురధరోడ్డుపై పంటకు కావల్సి న ఫర్టిలైజర్ల భస్తాలను తీసుకపోలేక పోతున్నాం,దీనితో పంట నష్టం పొయ్యే ప్రమాధం ఉంది,ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక దళారుల దందాను అరికట్టి,రైతులను

# రైతు ఆత్మహత్య కుటుంబాలకు నష్టపరిహారం

## హైకోర్టులో న్యాయం

## గెలిచిందిరైతు స్వరాజ్య వేదిక

*భూపాలపల్లి టౌన్, జనవరి 29, ప్రభాతవార్త:* గత ప్రభుత్వ హయాంలో 2014 నుండి జరిగిన ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆరు లక్షల నష్టపరిహారం ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం 2014 నుండి 2021 వరకు సుమారు 7000 మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా దానిలో కొంతమంది కుటుంబాలకు మాత్రమే 194 జీవో ద్వారా నష్టపరిహారం అందించింది. తర్వాత రైతు భీమా ప్రకటించిన తర్వాత ఆ జీవోను పక్కనపెట్టి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వడం ఆపివేయడం జరిగింది. దాని కారణంగా కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు తీరని నష్టం జరుగుతుంది కాబట్టి 194 జీవోను అమలు చేసి అట్టి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని



కోరుతూ రైతు స్వరాజ్య వేదిక తరపున 2021 లో అడ్వకేట్ వసుధ నాగరాజు హైకోర్టులో పిలువడం జరిగింది అడ్వకేట్ హైకోర్టులో వాదనలు వినిపించగా 2023లో అర్హులకు నాలుగు నెలల లోపు ఆరు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ తీర్పులో భాగంగానే రాష్ట్రంలో 141 మంది రైతు కుటుంబాలకు 9,98,50,008 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది దీనిని రైతు స్వరాజ్య వేదిక హర్షిస్తుందని, ఇందులో భాగంగా భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు చెందిన 16 మంది బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ప్రభుత్వం అందించడం జరిగిందని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 250 మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో జరిగిన మరియు ప్రస్తుతం జరుగుతున్న రైతు ఆత్మహత్య కుటుంబాలకు త్రిసభ్య కమిటీ ద్వారా పరిశీలించి విచారణ చేపట్టి అర్హులైన రైతు ఆత్మహత్య కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతు స్వరాజ్య వేదిక కోరుతుంద ని తెలిపారు. ఈ సమావేశంలో రైతు స్వరాజ్య వేదిక సభ్యులు యాస నరసయ్య, కర్ణాటకపు సమ్మయ్య , చల్లగురుగుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## పేకాటరాయుళ్ల అరెస్ట్

*మహాముత్తారం, జనవరి 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం సింగారం గ్రామ శివారులో బుధవారం పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు మహాముత్తారం(అడవి ముత్తారం) పోలీసులు ఎస్సై మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి ప్లే కార్డ్స్, నగదు రూ.5,340 లను స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సాయి చైతన్య జన్మదిన వేడుకలు

*గణపురం జనవరి 29 ప్రభాతవార్త గణపురం*



యంగ్ స్టార్ యూత్ క్లబ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్రీడాకారుల ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీడాకారుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సాయి చైతన్య జన్మదిన వేడుకలు క్రీడా మైదానంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సాయి చైతన్య గణపురం ట్రైన్ ఐపీఎస్ గా మూడు నెలలపాటు పనిచేసారు అప్పటినుండి గణపురం మండలం తో ఆయనకు ప్రత్యేక అనుబంధం దీంతో యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా మైదానంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి చెట్టు రవి , గుండెబోయిన తిరుపతి గౌడ్, కే సతీష్ పోలీస్ కానిస్టేబుల్, మోటపోతుల చందర్ గౌడ్, జే సదయ్య, కే సతీష్, ఎన్ వెంకట్, వై రాజన్న, ఏ శంకర్ ముక్కెర సుకేందర్ గౌడ్ ఎస్కే అంజత్, ఏ రాజు, పోలీస్ కానిస్టేబుల్ నామాల కుమార్ గౌడ్, దూడపాక దుర్గయ్య. జి రామకృష్ణ, ఏం ప్రభాకర్, బి రవి,కే శీను తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులుగా పర్స సురేష్

*రేగొండ, జనవరి 29 ప్రభాతవార్త :*



ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులుగా పర్స సురేష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన ధనుంజయ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుమలగిరి గ్రామానికి చెందిన పర్స సురేష్ ను జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ప్రకటించారు. నియామక పత్రాన్ని సురేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా పర్స సురేష్ మాట్లాడుతూ ముదిరాజ్ కుల అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. తన నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, తిరుమలగిరి మాజీ ఎంపిటిసి గంట గోపాల్, జిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన ధనుంజయకు, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బమ్మ తిరుపతి, నిమ్మల రాజు, రుద్రవీణ సాంబయ్య, ఈర్ల స్వామి, ఈర్ల అనిల్, జంగిటి సుధాకర్, మోటం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైండ్ల మల్లయ్య 3వ వర్ధంతి వేడుకలు

*రేగొండ, జనవరి 29 ప్రభాతవార్త :*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిన్నకోడపాక గ్రామంలో సిపిఐ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పైండ్ల మల్లయ్య మూడవ వర్ధంతి వేడుకలు ను రేగొండ ఉమ్మడి మండల సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కామ్రేడ్ పైండ్ల మల్లయ్య స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కామ్రేడ్ పైండ్ల మల్లయ్య భారత కమ్యూనిస్టు పార్టీకి ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు పార్టీ ఇచ్చిన పిలుపు భాగంగా దున్నే వాడికి భూమి అనే నినాదంతో గ్రామంలో పెద్ద ఎత్తున పేదలకు సుమారు 400 ఎకరాల భూ పంపిణీ కార్యక్రమం భూ పోరాటానికి నాయకత్వం వహించి పేదలకు పట్టాలు ఇప్పించారు. అంటరానితనానికి వ్యతిరేకంగా కుల నిర్మూలన కార్యక్రమాల్ని నిర్వహించి సహపంక్తి భోజనాల్ని ఏర్పాటుచేసి సమాజంలో అందరూ ఒకటే అని భావజాలాన్ని పెంపొందించారు. సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటి చంద్రమోళి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శాంతి కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు రాజేందర్, సిపిఐ రేగొండ మండలం కార్యదర్శి పెంట రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కనకం రమేష్, యూత్ నాయకులు బండారి రవి, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల సారయ్య, సిపిఐ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, ఏఐటీయూసీ భూపాలపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి క్యాతరాజు సతీష్, సమ్మయ్య, అనిత పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

*బయ్యారం,జనవరి29,ప్రభాతవార్త:*



మండలం లోని కొత్తగూ డెం పంచాయతీ పరిధిలో మండల ప్రాథమి కొన్నత పాఠశాలలో బుధవారం నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ మోహన్ ఆధ్వర్య లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను బయ్యారం సిఐ రవికుమార్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయ బృందం చిరంజీవి, తిరుపతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎక్స్ గ్రేషియా కోసం ఏడాది కాలం పాటు ఎదురుచూపు...!?

### ఉపాధి పనికి వెళ్లి మృతిచెందిన కూలి సరోజన

### అధికారుల నిర్లక్ష్యం

### మృతురాలి కుటుంబానికి శాపం

### ఏపీవో పనితీరుపై మండిపాటు

*చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త :*



మండల కేంద్రం శివారు వెంకట్రావుపల్లి ( సి) కి చెందిన గోల్కొండ సరోజన అనే ఉపాధి కూలీ పనులకు వెళ్లి గత ఏడాది జూన్ 13 వృత్తి వాత పడింది. ఉపాధి హామీ కూలి పనులకు వెళ్లి అస్వస్థతకు గురై మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ రెండు లక్షల రూపాయలను వారం లేదా 15 రోజులలోపు అందించి ఆదుకుంటుంది. అధికారుల నిర్లక్ష్యం మూలంగా మృతురాలు కుటుంబ సభ్యులు ప్రభుత్వం నుండి రావలసిన ఎక్స్రేషియా కోసం ఎదురుచూస్తూ, కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొందని మృతురాలి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన గోల్కొండ సరోజ న గత ఏడాది గ్రామ శివారులో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులకు జూన్ 5న వెళ్ళింది. ఎండ తీవ్రత తో అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం, ఎంజీఎం, అక్కడినుండి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సరోజన 13 మృతి చెందిన విషయం తెలిసిందే.. సరోజన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎంపీడీవో, ఏపీవో లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా కూలి సరోజన మృతి చెంది నెలలు గడుస్తున్నప్పటికీ ఎక్స్రేషియా మాత్రం అందలేదని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. తమకు రావాల్సిన ఎక్స్గ్రేషియా కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ అధికారులు దాటవేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఎక్స్రేషియా అందడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పిడి, సంబంధిత శాఖ అధికారులు స్పందించి, తమకు రావలసిన ఎక్స్రేషియా చెల్లించి, ఆదుకోవాలని కోరుచున్నారు. ఈ విషయమై ఎంపీడీవో కు వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త :*

మండలంలోని ఒ డితెల గ్రామంలో ని శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, పాఠ్యాంశాలను బోధించారు. ఉపాధ్యాయులు బోధించిన మెలుకువలను అనుసరించి విద్యార్థులు పాఠ్యాంశాలను బోధించి ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ రకాల వస్త్రములను ధరించి పాఠశాలకు రావడంతో పాఠశాల అంతా పండగ వాతావరణం సంతరించుకుంది. డిఈఓగా దుర్గాప్రసాద్, ఎంఈఓ గా రంజిత్ కుమార్, ప్రిన్సిపాల్ గా అఖిల, వైస్ ప్రిన్సిపాల్ గా శ్రీవల్లి 73 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించినట్లు ప్రిన్సిపాల్ గోళ్ళ సతీష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రత్యూష లు తెలిపారు.




## మంత్రి శ్రీధర్ బాబుకు ఘన సన్మానం

*మహాముత్తారం, జనవరి 29, ప్రభాతవార్త*



సిఎం రేవంత్ రెడ్డితో కలిసి సింగపూర్, దావోస్ పర్యటనలు దిగ్విజయంగా పూర్తిచేసుకుని రూ.1.79 లక్షల కోట్లు పెట్టుబడులను రాష్ట్రానికి సాధించుకుని తీసుకవచ్చిన ఐటీ,మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుని బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వారితో పాటు భూపాలపల్లి, పెద్దపల్లి ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, విజయ రమణా రావు, తదితరులు ఉన్నారు.

## సర్వే పనులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

*మహాదేవపూర్, జనవరి 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బుధవారం మహాదేవ పూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం కాలువకు సంబంధించిన సర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా మహాదేవపూర్ తహశీల్దార్ ప్రహ్లాద్ , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాములు, మండల సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అధికారుల సమన్వయంతో త్వరితగతిన సర్వే పూర్తిచేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థుల సహకారంతో కాలువ పనులు వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ గురుకులాల్లో చేరండి..విజేతలుగా నిలువండి

*కాటారం, జనవరి 29, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం, అదే విధంగా 6 నుంచి 9 తరగతుల్లో బ్యాక్ లాగ్ ఖాళీల కొరకై నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగ పరిసర గ్రామంలో ప్రచారం నిర్వహించిన స్థానిక గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, జయశంకర్ జిల్లా గురుకులాల సమన్వయ అధికారి మరియు సిబ్బంది, తెలిసిన వాళ్లందరికీ దీని గురించి వివరించి వాళ్లందరినీ మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని, చివరి తేది. 01. 02. 2025, పరీక్ష తేదీ: 23.02.2025అని వివరాలు తెలుపుతూ అవగాహన కల్పించారు. దీనికి కావలిసిన పత్రాలు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రము, ఒక ఫోటో , ఆదాయ ధ్రువీకరణ పత్రము, 5, 4వ తరగతి స్టడీ సర్టిఫికెట్ అని వివరించారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీ. రాజేందర్ , వైస్ ప్రిన్సిపాల్ మాధవి , వెంకటయ్య, పీడీ .మహేందర్, హరిపుషణ్, రాజు, మల్లయ్యలు పాల్గొన్నారు .

## ఉద్యమ కారుల ఫోరం విద్యా విభాగం జిల్లా కన్వీనర్‌గా కొట్టే సతీష్

*కాటారం, జనవరి 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపెల్లికి చెందిన కొట్టే సతీష్ బ్యాచిలర్ అఫ్ ఇంజినీరింగ్ జేఎన్ టీయు హైదరాబాద్ లో పట్టా తీసుకుని ,లండన్ లో ఉన్నత చదువులు చదివి , కాకతీయ యూనివర్సిటీ నుండి గ్రామీణ అభివృద్ధి మీద పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ప్రస్తుతం శాతవాహన యూనివర్సిటీ లో లాయర్ (ఎల్ ఎల్ బి ) కోర్స్ చదువుతూ అలాగే స్వయంకృషి స్వచ్ఛంద సంస్థని స్థాపించి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని , స్వచ్ఛంద సంస్థ ద్వారా జయశంకర్ భూపాలపల్లి లోని కాటారం సబ్ డివిజన్ పరిధిలో అనేక మంది పేద పిల్లలు చదువుకోవడంలో సహాయం అందించడం, ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పిల్లలకు స్టడీ మెటీరియల్ ,ఫైనల్ ఎగ్జామ్స్ సమయంలో పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయటం ,ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఫలితాలు సాధించిన అమ్మాయిలకు నగదు పురస్కారం , ప్రతి నెల వారి ఖర్చుల కోసము పాకెట్ మనీ అందచేయటం , ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు కంప్యూటర్ బోధనకు సహకరించటం , గ్రామీణ అంగన్వాడీ సెంటర్లోని పిల్లలకు కుర్చీలు ,ఆట వస్తువులు సమకూర్చటం , ఇంపాక్ట్ ఫౌండేషన్ వారి ద్వారా మోటివేషనల్ పరీక్షలు అంటే భయం టాపిక్ మీద ఎన్నో తరగతులు నిర్వహించటం మరియు ఐటిఐ కళాశాలలో విద్యార్థినిలకు మరుగుదొడ్డి నిర్మించి ఇచ్చినారని, ఇటువంటి ఎన్నో సేవ కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. విద్యా విభాగములో



వీరు చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ వారు కొట్టే సతీష్ ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం విద్యా విభాగం కన్వీనర్ గా నియమించటం జరిగిందని తెలిపారు. నియామకం పట్ల కొట్టే సతీష్ మాట్లాడుతూ.. తన పై నమ్మకంతో భాద్యతను ఇచ్చిన ఛైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు రాష్ట కన్వీనర్ విశ్వనాథన్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. దీనితో తనపై ఇంకా బాధ్యత పెరిగిందని, రాబోయే కాలంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో విద్యా వ్యాప్తికి మరిన్ని సేవలు చేయడానికి ఎల్లపుడు కృషి చేస్తానని చెప్పారు.

## జీతాలు లేక మూడు నెలలుగా ఉపాధి హామీ సిబ్బంది

**ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఉద్యోగులు..**

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీవోకు ఉపాధి సిబ్బంది వినతి**



*కాటారం, జనవరి 29, ప్రభాతావార్త*

మూడు నెలలుగా జీతం లేక ఇబ్బందులు పడుతూ ఆర్థిక ఇబ్బందులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని బుధవారం కాటారం మండల ఉపాధి హామీ సిబ్బంది వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన నాలుగు పథకాలలో ఒకటైన ఆత్మీయ భరోసా విజయవంతానికి పండుగ, సెలవులు అనకుండా రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన కష్టాన్ని కూడా గుర్తించకుండా మూడు నెలలు జీతాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. కుటుంబాలు నిత్యవసర సరుకులు కొనడానికి గాని రోజువారి విధులకు హాజరు కావడానికి బండిలో పెట్రోలుకు, బస్ కిరాయిలకు పైసలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం అన్నారు. పాల బిల్లు, కూరగాయలు, ఇంటి అద్దె, పిల్లల చదువులకు ఫీజులు, బ్యాంకులో తీసుకున్న రుణాలకు ఈయంఐ కట్టలేక చిట్టీ కట్టే వారికి సకాలంలో డబ్బులు ఇవ్వక గత రెండు నెలలుగా జీతాలు వస్తాయనే ఆశతో రోజు వారి ఖర్చులకోసం స్నేహితులు, బంధువుల దగ్గర చేబదులు చేసిన వాటికి ఇంతవరకు తిరిగి డబ్బులు ఇవ్వలేక అందరి ముందు మా పరువు పోతుందన్నారు. మళ్ళీ ఎవరినైనా పైసలు బదలు అడిగితే ఎక్కడ కూడా మమ్మల్ని నమ్మే పరిస్థితి లేదన్నారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి, శాఖ మంత్రి జీతాలు ఇచ్చేటట్లు తగిన చొరవ తీసుకోని శాఖ అధికారులకు ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇవ్వని జీతం ఇచ్చినట్టు చెప్పడం ఆర్థిక శాఖ వారు ఇచ్చిన నిధులను తిరిగి తీసుకోవడం మమ్మల్ని మరింత బాధకు గురిచేస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ జీతాలు ఇస్తూ ప్రతి నెల ఒకటవ తేదీన జీతం విడుదల చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేయుచున్నామన్నారు. ఇట్టి ఆవేదనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు. వినతిని అందించిన వారిలో ఉపాధి హామీ ఏపీఓ నేరడ వెంకన్న, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## ప్రయివేట్ ఆసుపత్రులను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి

**ఆర్ఎంపీలు ఆసుపత్రి అని కాకుండా ప్రథమ చికిత్సలాయంగా బోర్డు పెట్టుకోవాలి..**

**శ్రీ ధర్మశాస్త హాస్పిటల్ బోర్డులో మార్చుకోవాలి..**

**ప్రైవేట్ హాస్పిటల్‌లకు తగిన సర్టిఫికెట్స్ లేనిచో ఆసుపత్రులను సీజ్ చేస్తాం**

**జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

*కాటారం, జనవరి 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గల ప్రవేట్ హాస్పిటల్స్ ను జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మధుసూదన్ ఆదేశాల మేరకు కాటారంలో గల ప్రవేట్ హాస్పిటల్స్ ను జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాటారంలో గల భార్గవి హాస్పిటల్, శ్రీలక్ష్మి హాస్పిటల్ మరియు ధర్మశాస్త్ర హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భార్గవి హాస్పిటల్, శ్రీ లక్ష్మీ



హాస్పిటల్ కు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికెట్ మరియు బయో మెడికల్ వేస్టేజ్ సర్టిఫికెట్ ఫైర్ డిపార్ట్మెంట్ నుండి ఫైర్ సేఫ్టీ మెజర్మెంట్స్ సర్టిఫికెట్స్ ఉండాలని మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని వారికి తగిన సూచనలు తెలియజేశారు. ఆర్ఎంపీ డాక్టర్స్ హాస్పిటల్ అని బోర్డు కాకుండా ప్రథమ చికిత్సలయాలుగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ గా బోర్డులు పెట్టుకోవాలని తెలియజేశారు. శ్రీ ధర్మశాస్త్ర హాస్పిటల్ ను బోర్డు మార్చుకోవాల్సిందిగా తెలియజేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్ తగిన సర్టిఫికెట్స్ లేనిచో హాస్పిటల్స్ సీజ్ చేస్తామని హాస్పటల్ యాజమాన్యానికి తెలియజేశారు. ఈ తనిఖీల్లో శ్రీదేవి హెల్త్ ఎడ్యుకేటర్ మరియు ఎంపీహెచ్ ఈఓ మురళీధర్, హెల్త్ అసిస్టెంట్స్ సుధీర్, కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ తో ప్రాణసంకటం

### యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం

### డ్రైన్ లో పేరుకుపోతున్న ప్లాస్టిక్

### మురికినీరు ప్రవాహానికి తీవ్ర ఆటంకం

### విక్రయ దుకాణాలపై దాడులు నిల్

*(పరకాల ప్రభాతవార్త )*

చిన్నపాటి సరుకులు కొనుగోలు చేసినా ప్యాకింగ్ కోసం ప్లాస్టిక్ కవర్ల వినియోగం.. హోటళ్లు, స్వీట్ షాపులు, ఫుట్ పాత్ లపై తినుబండారాలు ఏది కొనుగోలు చేసినా ప్యాకింగ్ కు వినియోగించేది ప్లాస్టికే.. వాటిని తీసుకెళ్లుటకు వాడేది ప్లాస్టిక్ కవర్లే.. ఈ విధంగా ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ పెరిగిపోతోంది.. పర్యావసానంగా జీవకోటికి ప్లాస్టిక్ ప్రాణసంకటంగా మారుతోంది.. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం 20 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం గల ప్లాస్టిక్ సంచులు వినియోగించడాన్ని ప్రభుత్వం నిషేధించింది.. కానీ అమలు చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్లాస్టిక్ వినియోగం యధాతథంగా సాగుతోంది.. మురికినీటి కాలువలు, చెత్తకుప్పలపై పెద్ద ఎత్తున ప్లాస్టిక్ దర్శనం ఇస్తున్నాయి. దీంతో పర్యావరణం దెబ్బతినడంతో పాటు ప్లాస్టిక్ కవర్లు తిన్న పశువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయి.. డివిజన్ వ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగం భారీగా రోజు రోజుకూ పెరిగిపోతోంది. దుకాణదారులు యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. వినియోగదారులు తమకేమీపట్టనట్లుగా వినియోగిస్తున్నారు.. ఏమి కొనుగోలు చేసినా.. ప్యాకింగ్ కొరకు ప్లాస్టిక్ కవర్లనే దుకాణదారులు వాడుతున్నారు. ప్రత్యేకించి హోటళ్ల నందు ఆహార పదార్థాలు ప్యాకింగ్ కొరకు ప్లాస్టిక్ ను విరివిగా వాడుతున్నారు. వేడి ఆహార పదార్థాలు ప్లాస్టిక్ లో వేడి వల్ల ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయి. పర్యావసానంగా వినియోగదారులు అనారోగ్యానికి గురికావాల్సి వస్తోంది. ఇవి వినియోగించిన ప్లాస్టిక్ కవర్లను తమకేమీ పట్టనట్లుగా ప్రజలు మురికినీటి కాలువలలో వాటిని వేయడం వల్ల పరిశుధ్యానికి తీవ్ర విఘాతం కలుగుతోంది. డ్రైనేజీ మురుగునీరు ప్రవహించేందుకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దీనివల్ల ప్రజలతో పాటు పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వందల సంవత్సరాల సమయం పడుతోంది. దీనివల్ల భూమిలో వీటి అవశేషాల సుస్థిరంగా ఉండటంతో మొక్కలు పెరగడానికి అవరోధంగా మారుతున్నాయి. విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లను చెత్తకుప్పలో వేయడం వలన ఆహారం కోసం వెదుకులాడుతున్న మూగజీవాలు వీటిని తినడంతో తీవ్ర అనారోగ్యానికి గురై మృత్యువాత పడుతున్న సందర్భాలు కోకొల్లలు. ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం వల్ల ప్లాస్టిక్ ను యథేచ్ఛగా విక్రయించడంతో పాటు ప్రజలు వినియోగిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్లాస్టిక్స్ నివారణ కొరకు దుకాణాలపై దాడులు కూడా తగ్గాయి. కూరగాయల దుకాణాలు, కిరాణా దుకాణాలు, ఇతరత్రా దుకాణాల వద్ద చిన్నపాటి సరుకులను కొనుగోలు చేసినా ప్లాస్టిక్ కవర్లను షాపు యజమానులు ఇవ్వడంతో వినియోగదారులలో నిర్లక్ష్యం పెరిగిపోతోంది. ఆ నిర్లక్ష్యం ఇంటి వద్ద నుంచి గుడ్డతో కానీ, పేపరుతో కానీ తయారు చేసిన సంచులను తీసుకెళ్లలేనంత బద్ధకం పెరిగిపోయింది. అధికారుల అలసత్వం కారణంగా టన్నుల కొద్దీ ప్లాస్టిక్ అవశేషాలు పట్టణ పరిసరాలలో కనిపిస్తున్నాయి.



**చేతిసంచిపై అవగాహన కల్పించాలి:** భావితరాలను దృష్టిలో ఉంచుకుని చేతి సంచి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం ఇలాగే కొనసాగితే రాబోయే తరాలు ఇబ్బందులు పడాల్సిందే.. అధికారులు ప్రజలల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పర్యావరణం సమతుల్యత పట్ల ప్రజలు బాధ్యతగా వ్యవహరించి ప్లాస్టిక్స్ వినియోగాన్ని మానుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# రైతులు ఉచిత పశు వైద్య శిబిరాన్ని స్వదివినియోగం చేసుకోవాలి.

### ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకట య్యా

*రాయపర్తి జనవరి 29:*

రైతులు ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు.బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్ధన్నపేట ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం వద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు పరిధిలో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే అయినవోలు, రాయపర్తి మండలంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనైనదని మిగిలిన వర్ధన్నపేట మండలంలో త్వరలోనే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని రైతులు దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలోఎ ఏం సి సభ్యులు పుల్లూరు దామోదర్, ఎండి ఖాజా మియా,ఎద్దు శ్రీను, నాను నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, దేవస్థానం డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల భగవాన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, రాయపర్తి , వర్ధన్నపేట పశు వైద్య స్ డాక్టర్స్ డాక్టర్ వి. శృతి, డాక్టర్ యం.రాజేందర్, పేర్కవేడుడాక్టర్ జి.సుధారాణి , ఎండి మైనుద్దీన్, గోపాలమిత్ర సిబ్బంది, మార్కెట్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఎం.ఎల్.ఏ. క్యాంప్ ఆఫీస్ లో బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

*జనవరి 29, ప్రభాతవార్త బాలసముద్రం :*

హన్మకొండ ఎం.ఎల్.ఎ క్యాంప్ ఆఫీస్ లో గ్రేటర్ వరంగల్ హన్మకొండ 59 వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన యూత్ నాయకులు జిల్లా మీడియా ।గి సెల్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలోవరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ గారు వారికి కాంగ్రెస్ ఖండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకలారం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తోందని , ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేని పోనీ కుంతీ సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకా లను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో 59 వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీం, ఖాలిద్, హుసేన్ , యాదగిరి రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమలో మహమ్మద్ అంకుష్ కౌటిల్ రెడ్డి, రాప్రసేడ్, నల్ల సత్యనారాయణ, పల్లకొండ సతీష్, కోన శ్రీకర్ పాల్గొన్నారు.



## గ్రేటర్ వరంగల్ బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం

*జనవరి 29, ప్రభాతవార్త బాలసముద్రం :*

గ్రేటర్ వరంగల్ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కి చెందిన కార్పొరేటర్లతో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు సైతం హాజరుయ్యారు. డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్లో చర్చించాల్సిన తీరుపై కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేశారు.




# పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

*ప్రభాతవార్త హన్మకొండ( విద్యా విభాగం) జనవరి 29 :*

తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది.నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ – ఫిబ్రవరి 10 నామినేషన్ల పరిశీలన – ఫిబ్రవరి 11 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ – ఫిబ్రవరి 13 ఫిబ్రవరి 27న పోలింగ్ (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించ నున్నారు. ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. కాగా ప్రస్తుత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కూర రఘోత్తం రెడ్డి మరియు అలుగుబెల్లి నర్సిరెడ్డిల పదవీకాలం మార్చి 29వతేదీతో ముగియనుంది

# టీజీఎస్ ఆర్టిసి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రెండో మహాసభను విజయవంతం చేయండి

### ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రీజినల్ కార్యదర్శి సాంబయ్య పిలుపు

*జనవరి 29, ప్రభాతవార్త బాలసముద్రం*

:నేడు గురువారం 30 వ తేదీన జనగామలో జరిగే ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రెండో మహాసభను విజయవంతం చేయాలని బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజినల్ కార్యదర్శి ఎం. సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి జి ఎస్ ఆర్ టి సి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. నిరంజన్, ప్రత్యేక ఆహ్వానితులుగా జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు టి జి ఎస్ ఆర్ టి సి బీసీ సంఘం జనగామ డిపో గౌరవ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, విశిష్ట అతిధిగా బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య రానున్నారని తెలిపారు.



ఆర్టీసీ బిసి ఉద్యోగుల హక్కుల కోసం బీసీ ఉద్యోగుల కు ప్రమోషన్లు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం మహాసభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 9 డిపోల బీసీ ఉద్యోగులు తమ తమ డ్యూటీలు అడ్జస్ట్ చేసుకొని ఈనెల 30వ తారీఖున గురువారం ఉదయం 11 గంటలకు విజయ కన్వెన్షన్ హాల్, హైదరాబాద్ రోడ్, రాజమోళి హాస్పిటల్ దగ్గర జరిగే ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా రెండవ మహాసభకు అత్యధిక సంఖ్యలో హాజరై మహాసభను జయప్రదం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ కార్యదర్శి ఎం సాంబయ్య ఒక ప్రకటనలో కోరారు.

# చాకలి, రజక, మడేల్ కుల నామాలను గెజిట్ చేర్చాలి

### రజక సంఘం రాష్ట్ర నాయకుడు నేరేళ్ల విజయకుమార్

*పరకాల జనవరి 29 ( ప్రభాత వార్త )*

తెలంగాణ రాష్ట్రంలో వర్నార్ పదముకు పర్యాయపదంగా రజక,చాకలి, మడేల్ కుల నామాన్ని గెజిట్ లో చేర్చాలని రజక సంఘం రాష్ట్ర నాయకుడు నేరేళ్ల విజయ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు, పాట్నా హైకోర్టు షెడ్యూల్ కులాల దౌర్జన్య నిరోధక చట్ట చట్ట ప్రకారం దోబీ పదం గెజిట్ లో చేర్చకూడదన్నారు. అగ్రవర్ణాలు హరిజన్ ధోబి తదితర పదాలను తరచుగా బహిరంగ ప్రదేశాలలో పిలవడం అవమానమన్నారు. దుర్భాషలాడి పిలవడం వలన ప్రాథమిక అవమానంగా ఉందన్నారు. దోబీ అనే పదం తెలుగు రాష్ట్రాలలో అస్తిత్వానికి దారి తీస్తుందనీ, ఇక్కడ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ విషయాలలో వృత్తి విషయాలలో కూడా అన్యాయమైపోతారన్నారు.






# రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ నాయకులు



**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :** రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై గ్రౌండింగ్ అయి అలాగే ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను మరియు వివిధ జిల్లా కలెక్టర్ల ఎకౌంట్లో లలో ఉన్న డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దళిత బంధు సాధన సమితి పక్షాన స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కోకిల మహేష్ గారు తెలిపారు... గత 13 నెలలుగా ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపే విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారులు కూడా అండగా ఉంటారని కాపాడుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతామని తెలిపారు.... దయచేసి రెండో విడత ద్వారా ఎంపికైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి లబ్ధిదారుడికి జిల్లాల కలెక్టర్ల అకౌంట్ లో ఉన్న డబ్బులను తక్షణమే షరతులు లేకుండా వారి అకౌంట్లో జమ చేయాలని కోకిల మహేష్ గారు కోరారు....త్వరలోనే రాష్ట్ర బృందం ముఖ్యమంత్రి గారికి ఉప ముఖ్యమంత్రి గారికి మంత్రి మండలికి కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని ఈ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వివిధ రాజకీయ పార్టీలకు వివిధ ప్రజా సంఘాలకు మేధావులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కోకిల మహేష్ గారు తెలిపారు.... ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, ఎనగందుల మొగిలి, పరకాల నియోజకవర్గం దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు ఏకు కార్తీక్, కోట ప్రమోద్ అన్వేష్, కోడపాక భాస్కర్, కోడపాక రవీందర్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చితికిన బ్రతుకులు...

### నాడు మావోయిస్టుల్లో పెద్ద కొడుకు
### నేడు గుండెపోటుతో నడిపి కొడుకు మరణం



**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతి పరిధిలో గల రాజేశ్వరరావు పల్లెలో ఓ దళిత కుటుంబం చితికిపోయింది. ఒకప్పుడు ఎంతో మంచిగా బ్రతికిన ఆ కుటుంబం ప్రస్తుతం కడు దీనస్థితిలో కూరుకుపోయింది. ఎర్ర రాజయ్య సమ్మక్క దంపతులకు ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తమ పిల్లలను ఎంతో శ్రమకూర్చి పెంచి పోషించి వారిని విద్యావంతులు చేసిన క్రమంలో పెద్ద కుమారుడు ఎర్ర దశరథం విద్యార్థి దశ నుండి విప్లవ భావాలను పునికి పుచ్చుకొని పిడిఎస్ యు ఆర్గనైజేషన్ లో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేశాడు. ఆ తరువాత నక్సల్స్ ఉద్యమం పట్ల ఆకర్షితులై పీపుల్స్ వార్ పార్టీలో చేరి దళసభుడిగా ఉండి డిప్యూటీ కమాండర్ వరకు ఎదిగాడు. దురదృష్టవశాత్తు దళంలో ఉండగానే అటవీ ప్రాంతంలో పాము కరిచి చనిపోవడం జరిగింది. అప్పటినుండి కొడుకు మృతిని జీర్ణించుకోలేని తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి కూడా కొడుకు మానాదితో అనారోగ్యం పాలై కడు దీనస్థితిలో ఉంది. ఈ క్రమంలోనే తన రెండవ కొడుకు ఎర్ర గణపతి కండక్టర్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో గత పది రోజుల క్రితం ఇంట్లో గుండెపోటు వచ్చి చనిపోవడం జరిగింది. మృతుడు గణపతికి భార్య సువర్ణ, కుమార్తెలు వర్షిని, కుమారుడు చేగువీరలు ఉన్నారు. ఎన్నో ఇబ్బందులు పడి ఇద్దరు పిల్లల వివాహం చేసిన ఎర్ర రాజయ్య సమ్మక్క దంపతులకు కుమారుల మరణం శాపంగా మారింది. కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేక రోడ్డు పక్కన ఉన్న ఇంటి స్థలంలో రేకులతో ఆవాసం ఏర్పాటు చేసుకుని అందులోనే జీవిస్తున్నారు. చితికిన కుటుంబానికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వారికి చేయూతనివ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కుటుంబం అధికారులకు విజ్ఞప్తి చేస్తుంది.

## తాయో సీడ్స్ "టిఎస్541" మిరప క్షేత్ర ప్రదర్శన..

### తెగుళ్లను తట్టుకునే "టిఎస్541"సంకరజాతి మిరప రకం...
### తాయో సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ చెన్న.శ్రీధర్.

**ములుగు జిల్లా ప్రభాత వార్త,** తాయో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు కంపెనీ "టిఎస్541" సంకరజాతి మిరప విత్తన పంట క్షేత్ర ప్రదర్శనను మంగపేట మండలంలోని చుంచుపల్లి గ్రామంలో ఉన్న వాసం.కిషోర్ వ్యవసాయ క్షేత్రంలో కంపెనీ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. సుమారు 200 మంది రైతులు తాయో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు కంపెనీ "టిఎస్541" సంకరజాతి మిరప పంట క్షేత్ర ప్రదర్శనలో పంట దిగుబడి, తెగుళ్ల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రైతులతో మాట్లాడుతూ తాయో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు కంపెనీ "టిఎస్ 541" సంకరజాతి మిరప విత్తనం వేయడం ద్వారా పంటలో పలు రకాల తెగుళ్లను తట్టుకునే శక్తి ఉండి తద్వారా ఎకరాకు 30 నుండి 40 క్వింటాల దిగుబడి పొందవచ్చని చివరి కొమ్మ వరకు కాయలు ఉండడం "టిఎస్541" విత్తన రకం ప్రత్యేకతని, అంతేకాకుండా కాయ రంగు ఆకర్షణీయంగా ఉండి, మంచి సైజు కలిగి ఉంటుందని, తాలు శాతం తక్కువగా ఉంటూ అధిక దిగుబడి వస్తుందని కంపెనీ ప్రతినిధులు చెన్న.శ్రీధర్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్, విజయ్, కంపెనీ ప్రతినిధులతో పాటు తాయో సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ రాజుపేట శ్రీ వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం బత్తుల నందకుమార్,బత్తుల ప్రణీత్,మంగపేట మండలం రైతులు పాల్గొన్నారు.



## అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యం

### రానున్న వేసవిలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేయాలి
### టిజిఎన్పీడీసీఎల్ భూపాలపల్లి నోడల్ ఆఫీసర్ బీకాం సింగ్

*ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :*



ములుగు డివిజన్ ఆఫీసులో బుధవారం భూపాలపల్లి టీజీ ఎంపీడీసీఎల్ భూపాలపల్లి నోడల్ ఆఫీసర్ బీకాంసింగ్ అన్నారు ములుగు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. కార్యాచరణ ప్రణాళిక మేరకు సకాలంలో పనులు పూర్తి చేయించాలన్నారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఆస్పత్రులు ఇతర అత్యవసర సర్వీసులకు ప్రత్యామ్నాయ సరఫరాకు ఇంటలింకింగ్ వ్యవస్థను పూర్తిగా ప్రతిష్టపరచాలని ఆదేశించారు విద్యుత్ అంతరాయాలను పరిష్కరించడానికి ఎమర్జెన్సీ టీం వాహనాలను ఉపయోగించాలని వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ములుగు, భూపాలపల్లి అధికారులు ఎస్ ఈ భూపాలపల్లి మల్చూర్ నాయక్ గారు మరియు డిఈ ములుగు నాగేశ్వరావు గారు, డిఈ ఎం.ఆర్.టి సదనందం గారు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

*ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గౌరవ అదనపు కలెక్టర్ సివిల్ సప్లై మహేందర్ జి మరియు సివిల్ సప్లై డిఎం రాంపతి గార్ల చేతుల మీదుగా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరినాథ్, ఉపాధ్యక్షులు అక్కల రఘోత్తం , రైస్ మిల్లర్లు రేపాల సత్యం, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ అదనపు కలెక్టర్ గారు ములుగు జిల్లా రైస్ మిల్లర్లకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత 420 హామీల పై గాంధీ విగ్రహానికి వినతి పత్రం

*ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :*



తేది 30012025 గురువారం గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ గారి పిలుపు మేరకు ములుగు జిల్లా తీళీళీ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత 420 హామీలు నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించాలని ములుగు మండల పార్టీ అధ్యక్షులు పాలపు శ్రీనివాస్ ములుగు మండల్ గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచులు, ఎంపిటిసిలు సింగిల్ విండో డైరెక్టర్లు, ఆత్మా డైరెక్టర్లు, ఆత్మ చైర్మన్లు, బి ఆర్ ఎస్ ర్టీ సీనియర్ నాయకులు, సోషల్ మీడియా, సోషల్ మీడియా ఫాలోవర్స్ మరియు మహిళా నాయకురాలు ప్రతి ఒక్కరు రేపు గాంధీ విగ్రహం వద్దకు పెద్దఎత్తున వచ్చి ఈ వినవి పత్ర కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరుచున్నాం.

## దుర్గమ్మ గుడికి రూ.1 లక్ష విరాళం ఇచ్చిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

*ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :*



ములుగు మండలం రామచంద్రపురం గ్రామంలో గ్రామస్తులు నిర్మించుకునే దుర్గమ్మ గుడిని గుడి నిర్మాణానికి టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాసు గుడి నిర్మాణం విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి లక్ష రూపాయలు విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించడం పాటు తక్షణమే వారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో. టిఆర్ఎస్ ములుగు మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, గ్రంధాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కోరిక గోవింద నాయక్, గ్రామస్తులు, గుడి నిర్మాణ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# మినిజాతరకు నిరంతర విద్యుత్ అందిస్తాం

ఎటువంటి అంతరాయం ఉండదు ,,
కొత్త గానిర్మించిన 33 కె వి లైన్ పరశీలన
ములుగు నుంచి మల్లంపెల్లి దాక లైన్లు పరశీలన
జాతర ఏరియను ఎనిమిది సెక్టారులుగ విబజన
ట్రాన్స్ కో సి,ఎం,డి,వరున్ రెడ్డి



**తాడ్వాయి ప్రభాతవార్త (29జనవరి)** మినిజాతర సమీపించింది. భక్తులు మందకోడిగా వస్తున్నారు. ఈక్రమంలో నీరంతర విద్యుత్ సరఫరాను చేసెందుకు ట్రాన్స్ కో అధికారులు నిరంతరం కష్టపడి సేవలను అందించి కొలిక్కితెచ్చారు. ఆపనులను పరశీలించుటకు ట్రాన్స్ కొ సి,ఎం,డి వరుణ్ రెడ్డి బుధవారం మేడారాన్ని సందర్శించారు. జాతర పరిసరాలలో అమర్చిన విద్యుత్ లైన్లను పరశీలించారు. సమ్మక్కసారలమ్మ దేవతలను దర్శించు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చేభక్తులకు నిరంతరంగా, ఎలాంటి ఆటంకం లేని సరఫరాను అందిస్తాం అని తెలిపారు. అదెవిధంగా మేడారానికి కావలసిన సప్లయిని ములుగు నుంచి మల్లంపెలి దాక ఎలాంటి ఆటంకం కలుగకుండా లెన్లపరశీలన చేశారన్నారు. కొత్తగానిర్మించిన 33 కే వి సబ్ టేషన్ లైన్లుపరశీలన చేశామని సూచించారు. జాతరఏరియాను సెక్టారులవైజుగా చేసిపనులు పూర్తిచేసినట్లు తెలిపారు. మినిజాతరకు ట్రాన్స్ కొ అధికారులు,సిబ్బంది నిరంతరంగా పనులుచేసి, మినిజారకు విద్యుత్ ను అందించుటకు,పదిహెను రోజులుగా సెక్టారుల వారిగా పనులుచేశారు ముఖ్యంగా గద్దెలు,జంపన్నవాగు, చింతలక్రాస్, నార్లాపురం, ఊరట్టంక్రాస్, తాడ్వాయి, పస్రానుంచి మేడారంఏరియా, కన్నెపెల్లి ప్రాంతాలలో నిరంతరం ఉంటుంది.భక్తులు రాత్రివేళలో విడిదిచేస్తె దేవతల దర్శనం చేయవచ్చును.ఇంకా మిగతా వాళ్ల కూడా అందు బాటులోకి వస్తారన్నారు .తాడ్వాయి ,పస్రా,కాటాపురం నార్లాపురం నుంచి నిరంతరం ట్రాన్స్ కో అధికారులు,సిబ్బంది సేవలను అందించారు .ఈకార్యక్రమంలో జిల్లాలోని అన్నిమండలాలకు చెందిన అధికారులు సిబ్బంది మినిజాతరలో సేవలను అందిస్తారని సూచించారు. నోడల్ ఆఫీసర్ బీకం సింగ్ ,ఎస్ ఈ,భూపాలపెల్లి మల్సూర్ నాయక్ ,ములుగు డీ ఈ పులుసం నాగేశ్వర్ రావు, డి ఈ ఎం ,,ఆర్ టి సి సదానందం తదితరులు పాల్గొన్నారు .

# బహుజన్ సమాజ్ పార్టీలో 10 కుటుంబాలు చేరికలు



వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త:

బీసీలకు రాజకీయ అధికారం లో జనాభాకు తగిన వాటా బిఎస్పీ ద్వారానే సాధ్యం ఆదివాసీలకు స్వయంపాలన ఐదవ షెడ్యూలు పై పూర్తి ఆధిపత్యం బీఎస్పీ కల్పిస్తుంది బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం వెంకటాపురం మండల అదనపు ఇన్చార్జ్ కుమ్మరి రాంబాబు గారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అలుబాక గ్రామంలోని 10 కుటుంబాలను పార్టీ జిల్లా ఇంచార్జ్ శివకుమార్ గారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది వీరు బహుజన సమాజ్ పార్టీలోకి రావడం ఎంతో సంతోషదాయకమని శుభ పరిణామం అని అన్నారు ఈ కుటుంబాలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ ప్రాంతంలో బహుజన ఉద్యమాన్ని విస్తృత పరిచేందుకు మీరు చేరిక ఎంతో దోహదపడుతుందని అన్నారు బీసీలకు రాజకీయ అధికారం లో జనాభాకు తగిన వాటా బిఎస్పీ ద్వారానే సాధ్యం ఆదివాసీలకు స్వయంపాలన ఐదవ షెడ్యూలు పై పూర్తి ఆధిపత్యం బీఎస్పీ కల్పిస్తుంది అని పేర్కొన్నారు. ఈ సమావేశం సందర్భంగా నే జిల్లా ఇన్చార్జి శివకుమార్ గారి సమక్షంలో వెంకటాపురం మండలం అధ్యక్షుడిగా సొల్లేటి గణేష్ చారి గారిని పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ నియమించడం జరిగింది అదేవిధంగా మండల అధ్యక్షులు గణేష్ గారు మండల ఉపాధ్యక్షులుగా కంటి నేత్రానంద్ గారిని మరియు మండల ప్రధాన కార్యదర్శిగా సువ్వా వెంకటేశ్వర్లు గారిని నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ గారు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు గారు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ గారు నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి గారు నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ జనగాం కేశవ్ గారు చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ గారు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ఉంటా.

ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి..
అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించిన బడే.నాగజ్యోతి..



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని బుధవారం నాడు చల్వాయి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సత్తు భద్రయ్య ఇటీవల యశోద హాస్పిటల్ లో హార్ట్ ప్రాబ్లమ్ తో చికిత్స తీసుకోగా ఆయనను మాజీ జెడ్పీ చైర్మన్, నియోజకవర్గం ఇంచార్జ బడే నాగజ్యోతి పరామర్శించి ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని, ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని ఆమె అన్నారు. అలాగే చల్వాయి గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు కొండా రమేష్ తల్లి కొండా సరోజన చెయ్యి ప్యాక్చర్ అవ్వగా పరామర్శించి ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా మీకు బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నామ్ పూర్ణచందర్, చల్వాయి మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, బొల్లం ప్రసాద్,భూ రెడ్డి మధు, తాడువాయి మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చుక్క గట్టయ్య, బైక్ అని ఒదేలు, కొంపెల్లి కృష్ణారెడ్డి, సామరాంరెడ్డి, అక్కినపల్లి రమేష్,బుడిగ రఘు, గోదా కనకయ్య, పల్లె కుమార్,కొండ రమేష్,గజ్జల రంజిత్,పూసల మంజుల, కారపాటి కృష్ణ, ఆర్యం రాజు, జంపాల రమేష్, రాస మల్ల సమ్మయ్య, మోకానపల్లి మహేష్,పుర్రి స్వరూప,విజయ, బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## బండి సంజయ్ గద్దర్ పైన చేసిన వాక్యలు సరికాదు.



**మంగపేట జనవరి29, ప్రభాతవార్త.** ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గా పేరుగాంచిన ప్రజా నాయకుడు గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తూన్నాము, గద్దర్ ప్రజానీకానికి చేసిన సేవలు వెలకట్టలేనివి ఆయన ఏ ఒక్కరి పక్షంలో లేకుండా అన్ని కులాలకు సంబంధించి అన్ని పార్టీలకు సంబంధించి ఆయన ఒక ప్రజా గాయకుడిగా పేరుందిన వ్యక్తి, తెలంగాణ రాష్ట్ర సాదనలొ ఎన్నొ రకాలుగ ముందంజలొ ఉంటూ రాష్ట్ర సాదనకు కృషి చెసిన వ్యక్తి గద్దర్ అంటేనె ఒక విప్లవ స్పూర్తి ఆయన మాటలతొ ఆటలతొ పాటలతొ డప్పు చిందులతో తెలంగాణ విప్లవ స్పూర్తిని కంటికి కట్టిన వ్యక్తి గద్దర్ ఆయన సెవలను గుర్తించి ఈ తెలంగాణా ప్రభుత్వం గద్దర్ అనే పేరు మీదనే అవార్డులను ప్రదానం చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే అలాంటి గొప్ప వ్యక్తికీ పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదో యావత్ ప్రజాణికం అందరూ ఆలోచించాలి, బండి సంజయ్ చేసిన కామెంట్స్ కరెక్ట్ కాదని వ్యక్తిగత కక్షతో అక్కసుతో బిజెపి పార్టీ ఒక కళాకారునికి దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదని నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ మళిదశ ఉద్యమానికి తాను తన గలముతో యావత్ తెలంగాణ స్థితి గతులను బాధలను బయటి ప్రపంచానికి తెలిసేలా చేసాడని ఆయనది ఒక చరిత్ర అని నరేందర్ అన్నారు బండి సంజయ్ కేవలం పార్టీ అనే ముసుగు లో గద్దర్ ని అవమానించడం సరికాదని అన్నారు ఆయన మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తూన్నామని నరేందర్ అన్నారు తెలంగాణ రాష్ట్రం కావాలని అన్ని పార్టీలను అన్ని కులాలను అన్ని సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి అతను రాష్ట్రం అంతా కాలి నడకన నడిచిన రోజులు సైతం ఉన్నాయని అన్నారు రాష్ట్రానికి గద్దర్ అన్న చేసిన సేవలు వెల కట్టలేనివాని కొనియాడారు.




## విద్యార్థులకు బ్లంకెట్స్ పంపిణి

ప్రభాత వార్త ఏటూరు నాగారం:



మండలంలోని కోయగూడ గ్రామ పంచాయతీ లోని రాంనగర్ ప్రాథమిక పాఠశాల లో గ్రేసీ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యం లో 38 మంది విద్యార్థులకి బ్లాంకెట్స్, స్నాక్స్, బొమ్మలు పంపిని చేశారు, ఇట్టి కార్యక్రమం లో పాస్టర్, కృపనిది, టీచర్ రవీందర్, కారోబార్ ఇరుసవడ్ల రాజు, అంగన్వాడీ టీచర్ గ్. దేవి, మాజీ సర్పంచ్ గార ఆనంద్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## ప్రమాదకరంగా మారిన రహదారి..

కలుషితం అవుతున్న మిషన్ భగీరథ నీరు..
ఎన్నిసార్లు విన్నవించిన పట్టింపు లేని అధికారులు..




**ఏటూరునాగారం రూరల్, జనవరి 29, ప్రభాతవార్త :** మండలంలోని రామన్న గూడెం, రాంనగర్ మీదుగా కమలాపురం వరకు గడిచిన సంవత్సరం వేసవి కాలంలో వేసిన తారురోడ్డు ప్రక్కన రామన్నగూడెం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కి అమర్చిన మెయిన్ పైపు కొన్ని నెలల నుండి నీరు లేకేజీతో అక్కడ రోడ్డు మీద పెద్ద గుంత పడింది. రాంనగర్ మీదుగా రామన్నగూడెం ప్రారంభంలో కరకట్ట మీదుగా రోడ్డు దిగి రావాలి అక్కడ పడ్డ గుంత అటు నుండి వచ్చే వాహనాలకు సరిగా కనపడదు అదుపు తప్పి గుంతలో పడితే ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న, రోడ్డుపై పడిన గుంతలో వాహనాలు దిగబడి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోక పోవడం వలన రామన్నగూడెం, రాంనగర్, లంబాగూడెం ప్రజలు రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించి వాహనదారులు ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పై ఉపాధ్యాయుల ఫోకస్



**ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రధానో పాధ్యాయులు సూత్రాల రవి ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారు. పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎందుకు పాఠశాలలకు రాలేదు తెలుసుకుంటున్న క్రమంలో మంగళవారం ముదురుకున్న రష్మిత అనే అమ్మాయికి కడుపునొప్పితో బాధపడుతుండగా ఉపాధ్యాయులు ఆమెను స్థానికంగా ఉన్న పల్లె దవఖానకు తీసుకెళ్లి ఏఎన్ఎం స్వర్ణలతతో వైద్య పరీక్షలు చేయించి మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఆశా వర్కర్లు ఉన్నారు.

# జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

*జనవరి 29, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా సత్య శార దేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు. విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల మేరకు ఎలాంటి కిరాణా షాపులలు ఉండకూడదు అనే నిబంధనను పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ తగు సూచనలు చేశారు . జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏద్దైనాఅనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే లా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి మాధవ రావును ఆదేశించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ లను ఆకస్మికంగా అన్ఎక్స్పెక్టెడ్ గా తనిఖీలు చేయాల్సిందిగా ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా తిరుగుబాటు తప్పదు.. స్పష్టత లేని కాంగ్రెస్ పాలన

**-బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

*నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త*

ప్రజా తిరుగుబాటు తప్పదని,స్పష్టత లేని కాంగ్రెస్ పాలన అని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుపై మాట మార్చిన రేవంత్ సర్కార్ను ప్రజలు నిలదీయాలని అన్నారు.వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి 400 రోజులు దాటిన ఇప్పటికీ సంక్షేమ పథకాల అమలుపైన ప్రజలకు స్పష్టత ఇవ్వని అసమర్థ సర్కార్ కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుపైన తీసుకుంటున్న అస్పష్టత విధానాలతో అధికారులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని అన్నారు.ప్రజలలో ఉద్యోగుల పట్ల గౌరవం తగ్గిపోయిందన్నారు.కేవలం ఒక్క శాతం ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు ప్రారంభించి 99శాతం మంది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన రేవంత్ సర్కార్కు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు.మండలానికి ఒక చిన్న గ్రామాన్ని ఎంచుకొని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే పద్దతిలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలన్నారు.మీరు ప్రారంభించిన పథకాల అమలు పట్ల ప్రజల్లో విశ్వాసం లేదన్నారు.జనవరి 26 నుండి 4 పథకాలు తెలంగాణ ప్రజలందరికీ అందిస్తామని చెప్పి నేడు మాట మార్చిందని,ఫిబ్రవరి మొదటి వారం నుండి మార్చి 31 వరకు అమలు చేస్తామని చెప్పడంలో తెలంగాణ ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక్క శాతం సంక్షేమ పథకాలను కూడా అమలు చేయలేదని,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు.మహిళలు, రైతులు, నిరుద్యోగులు, యువకులు, ఉద్యోగులు ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నాయన్నారు.సంక్షేమ పథకాలను అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు అందించాలని లేనిచో ప్రభుత్వం భవిష్యత్తులో తీవ్ర నిరసనను ఎదుర్కోబోతోందని అన్నారు.



## జీపీ ఎన్నిక నిర్వహణలో నోడల్ అధికారులు కీలకపాత్ర

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో నోడల్అధికారులదే కీలకపాత్రఅని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశహాలులో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలని ఎన్నికల విధులు నిర్వహించే ప్రతీఅధికారి ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీచేసిన హ్యాండ్‌బుక్‌ను క్షుణంగా చదివి అవగాహన తెచ్చుకోవాలన్నారు.అనంతరం ఎంపీడీఓలతో సమీక్షిస్తూ... గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలనీ ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పంచాయతీ సెక్రటరీలు పన్ను వసూళ్లపైన దృష్టి పెట్టాలన్నారు.నర్సరీల గురించి మాట్లాడుతూ అన్ని గ్రామపంచాయతీ నర్సరీలలో బ్యాగ్‌లలో విత్తనాలను నాటలని, నారుమడులను విధిగా పెంచాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ మాధురిషా, డిఆర్‌డిఓ వసంత, డిపివో స్వరూపరాణి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## అమలులోకి మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :*

ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ), న్యూఢిల్లీ, వరంగల్‌ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల తేదీలను బుధవారం ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ 03 ఫిబ్రవరి, 2025న జారీ అవుతుందని, నామినేషన్లు సమర్పించడానికి చివరి తేదీ ఫిబ్రవరి 10, స్క్రుటీని 11న, నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు చివరి తేదీ 13వ తేదీన, పోలింగ్ 27వ తేదీన ఉదయం 8నుండి మధ్యాహ్నం 4గంటల వరకు జరుగనుందన్నారు. ఓట్ల లెక్కింపు మార్చి3, 2025న, ఎన్నికల ప్రక్రియ మార్చి8 లోగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. బుధవారం నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) తక్షణమే అమలులోకి వస్తుందని. మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు.జనగాం జిల్లాలోని పోలీస్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయపార్టీలు ఈ ఆదేశాలను గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జనగాం రిజ్వాన్ బాషా వెల్లడించారు.



## టీ ట్రాన్స్పోర్ట్ ఆర్ అండ్ డి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య




*ప్రభాతవార్తా సుబేదారి:*

టి ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. బుధారవారం హనుమకొండ జిల్లాకు చేరుకున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ ని రహదారులు భవనముల శాఖ అతిధి గృహంలో కలిసి పూల మొక్కను అందించనైనది. వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారదాదేవి, రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీరు రాజేశ్వర రెడ్డి, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్ ఉన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*



తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల కమిషన్ బుధవారం ప్రకటించారు.మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది.ఎన్నికల షెడ్యూల్ ఇలా..నోటిఫికేషన్ విడుదల – ఫిబ్రవరి 3 నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ – ఫిబ్రవరి 10 నామినేషన్ల పరిశీలన – ఫిబ్రవరి 11 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ – ఫిబ్రవరి 13 పోలింగ్ – ఫిబ్రవరి 27(ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) ఓట్ల లెక్కింపు – మార్చి 3

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త*

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన పెసరు గంగాదార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బుదవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, ఊరటి రవి, మేరుగు రాంబాబు, మోర్తాల రాజు, జంగిలి రవి, శంకర్ పాల్గొన్నారు.



# సాదాసీదాగా ముగిసిన బల్దియా సర్వసభ్య సమావేశం

**23 ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం....ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**బ్యల్దియా పరిధి లోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం...**

**అజం జాహి భూముల విషయంలో మేయర్ సిపి, లపై ఎమ్మెల్సీ సారయ్య ఫైర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో మధ్యలోనే ముగిసిన సమావేశం**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా జరిగింది. తొలుత ఇటీవల మరణించిన మాజీ ప్రధాని స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం తెలిపి 2 నిం.లు మోనం పాటించింది. కౌన్సిల్ సమావేశం 23 ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. అనంతరం వరంగల్ లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. బల్దియా పరిధి లోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలు చేయాలని 45వ డివిజన్ టిఆర్ఎస్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు తీర్మానం ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భం గా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్రాభివృద్దే ధ్యేయం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల వరాల జల్లు కురిపించారని అన్నారు. రూ. 6100 కోట్ల రూపాయలు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినన్నారు. బల్దియా లో గతంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 187 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రతి కార్పొరేటర్ తమ సమస్యలు తెలిపే విధంగా అవకాశం కల్పించామని, వారి డివిజన్ కు చెందిన సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఇటీవల ప్రతి డివిజన్ కు అభివృద్ధి కొరకు రూ. 30 లక్షల లు పార్టీలకతీతంగా అన్ని డివిజన్ లకు కేటాయించడం జరిగిందని, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అదేవిధంగా ప్రతి డివిజన్ కు నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి నిమిత్తం నిధులు మంజూరు చేయాలని మేయర్ ను కోరడం జరిగిందన్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూహైదరాబాద్ నగరంతో సమానంగా వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ మంత్రి చేయని విధంగా కనివిని ఎరుగని రీతిలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నవంబర్ 19 న వరంగల్ మహానగరం పై నిధుల వరద పారించారని వరంగల్ నగరాభివృద్ధికి సుమారు రూ .6100 కోట్లు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని అన్నారు.వరంగల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఎస్.టి.పి అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ఏర్పాటు చేయుటకు రూ. 4100 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. ఉ త్ ం తెలంగాణలో వ్యాపార వాణిజ్య కేంద్రంగా బాసిల్లుతున్న వరంగల్ మహానగరం నుండి విమాన రవాణా సేవల పునరుద్ధరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూసేకరణ కోసం రూ. 205 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయం. రానున్న రోజుల్లో వరంగల్ నగరానికి కార్పొరేట్ సంస్థలు, ఐటీ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు వరంగల్ వైపు చూసే పరిస్థితి ఆసన్నమైందని తెలిపారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కోసం అడగగానే నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లకు ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 2019 సం. నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని. ఈ నిధులతో ఒప్పంద ఉద్యోగ కార్మికుల జీతభత్యాలు, విద్యుత్ బిల్లులు, ఈ.ఎస్.ఐ., ఈ.పి.సి., బకాయిలు చెల్లించేందుకు మార్గం సుగమమైందని అన్నారు. నగరంలోని 66 డివిజన్ లలో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డివిజన్లలో అత్యవసర అభివృద్ధి పనుల నిమిత్తం ప్రతి డివిజన్ కు రూ. 30 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. న్యూఢిల్లీలో గత నవంబర్ 23వ తేదీన జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరై నగరానికి వరద నీటి కాలువలు భూగర్భ, సరస్సు లు నీటి వనరుల పునరుద్ధరణ, నీటి సరఫరా వంటి సమగ్ర అభివృద్ధికి అదనంగా 5 వేల కోట్ల రూపాయలు, బయోమైనింగ్ ప్లాంట్లను స్థాపించుటకు 50 కోట్ల రూపాయలు, స్వచ్ఛభారత్ మిషన్ ఫండ్ కింద 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరడం జరిగిందని తెలిపారు. భారత గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని ఈనెల 1825 వ తేదీ వరకు గౌరవ కార్పొరేటర్లకు, బల్దియా ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు, కాంట్రాక్టర్లకు క్రికెట్ పోటీలతో పాటు ఇండోర్ గేమ్స్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడలలో గౌరవ మహిళా కార్పొరేటర్లు ఉత్సా హంగా పాల్గొన్నారు. ఆయా క్రీడలలో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్స వం సందర్భంగా డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి పురస్కారాలు ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. హనుమకొండ, వరంగల్ నగరాల్లో మండల, జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించుటకు గాను బల్దియా ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో, వరంగల్ ఓసిటి స్టేడియంలో మరమ్మతులు, క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లు, పారిశుద్ధం, లైటింగ్ తదితర పనులతో పాటు క్రీడాకారులకు స్నాక్స్ అందించడం జరిగిందని తెలిపారు.అజంజహి భూముల విషయంలో మేయర్ ,సిపిలపై ఎమ్మెల్సీ బసవరాజు ఫైర్. అజాం జాహిమిల్ భవన నిర్మాణ అంశంపై తీసుకున్న చర్యలపై అధికారులు వివరణ ఇవ్వాలని కోరగా, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరణ ఇస్తూ అక్రమ నిర్మాణం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, భవన నిర్మాణ అనుమతులను రద్దు చేస్తూ నోటీసులు జారీ చేయగా వారు కోర్టుకు ఆశ్రయించగా, ప్రస్తుతం ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందన్నారు. ఈ అంశంపై రెవిన్యూ శాఖ వారి కూడా సహకారం కావాలని కమిషనర్ కోరారు. ఈ విషయంలో ఎన్నిసార్లు ఫోన్ చేసినా సిపి స్పందించడం లేదని మేయర్ కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఫైర్ అయ్యారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అన్ని డివిజన్లకు డివిజన్ కు 30 లక్షలు కేటాయించడం వల్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రతి డివిజన్ కు మరో 30 లక్షలు చొప్పున, అదేవిధంగా ప్రతి మూడు నెలలకోసారి ప్రతి డివిజన్ కు అత్యవసర పనుల నిమిత్తం 5 లక్షల రూపాయలు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సభ్యులు కౌన్సిల్ సమయం వృధా చేయకుండా తమ తమ డివిజన్ల అభివృద్ధి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో తన నియోజకవర్గానికి సంబంధించిన 31 గ్రామాలు విలీన మైనందున ఆయా గ్రామాల నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు గాను కౌన్సిల్ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరారుపలువురు కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించిన అనధికారిక నిర్మాణాలు, దోమల నివారణ వీధి దీపాలు సరిగా వెలగక పోవడం కుక్కల బెడద తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు. సమావేశం సాగుతుండగానే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో సమావేశం మధ్యలోనే ముగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోచం పెల్లి శ్రీనివాస్ రెడ్డి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం కార్పొరేట్లతో పాటు బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.









## బీసీ రాజకీయ యుద్ధభేరికి సిద్ధం కండి

**భవిష్యత్తులో బీసీ కె అధికారం మీ ఓటు మాకు వద్దు: ఎమ్మెల్సీ కాంటెస్ట్ సుందర రాజన్**

*భీమదేవరపల్లి జనవరి 29 ప్రభాతవార్త:*

బీసీ రాజకీయ యుద్ధభేరికి సిద్ధమై విజయవంతం చేయండి హనుమకొండ ఎమ్మెల్సీ కాంటెస్ట్ సుందర్ రాజన్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున ముల్కనూర్ ప్రజా గ్రంధాలయ ప్రాంగణంలో బీసీ నాయకులు మాజీ జెడ్పిటిసి వంగ రవి ఎదలాపురం తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ టీచర్స్ ఎమ్మెల్సీ కాంటెస్ట్ సుందర్ రాజన్ హాజరై" హలో బిసిచలో వరంగల్



'గోడపత్రికను ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్ లో వచ్చేనెల 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి తరలివచ్చి విజయవంతం చేసి అగ్రకులాలకు విడాకుల పత్రం కావాలని బీసీలను కోరారు. దేశంలో ప్రతి చెట్టుకు పుట్టకులెక్కుందని బీసీలకు లెక్క లేదని ఓట్లకు మాత్రమే పరిమితయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో15 లక్షల అగ్రకులాలకు అసెంబ్లీలో 50 శాతం సీట్లను బీసీ ఓట్లతో గెలిచి బీసీలను మార్చాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్రకులాల ఓట్లు మాకొద్దని మా ఓట్లను మీరు అడగవద్దని అగ్రహం వ్యక్తం చేశారు. విద్య, వైద్య ,ఇండస్ట్రీ కార్పొరేట్ వ్యవస్థలో అన్ని అగ్రకులాల వారివే అని బీసీలు ఉద్యోగులుగా ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తులో బరాబ రీగా బీసీ నాయకులు అధికారంలోకి వస్తారని బీసీల్లో ఉత్సా హాన్ని నిం పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ మాజీ ఎంపీపీ సంఘ సంపత్ అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజయ్య యాదవ్,అఖిలభారత యాదవ సంఘం మండల అధ్యక్షులు ఆదరి రవీం దర్ మాజీ ఎంపిటిసి గద్ద సంపత్ మాజీ ఎంపీటీసీ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ మాజీ ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి సీనియర్ బీసీ నాయకులు గద్ద సమ్మయ్య శనిగరం సదానందం దార్నా శ్రీనివాస్ గద్ద కుమారస్వామిమాజీ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ పెద్ద బోయిన మోహన్, పెద్ద బోయిన హరికృష్ణ మాజీ ఉపసర్పంచ్ ఐలయ్య,గొల్లపల్లి లక్ష్మయ్య రాగం రమేష్ గుడి కందుల రాజు గుడి కందుల పూర్ణచందర్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## రంగంపేట పేకాట అడ్డాపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**6 గురు పేకాటరాయుళ్ల అరెస్ట్30 వేల 50 రూపాయలు, 4 మొబైల్స్ సీజ్**

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

వరంగల్ నగర నడిబొడ్డున గల రంగంపేటలో గుట్టుగా పేకాట ఆడుతున్న ఇంటిపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో 6 గురు పేకాటరాయుళ్ళు, 4 మొబైల్ ఫోన్లు,30 వేల 50 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో రంగం పెటకు చెందిన వ్యాపారి మహ్మద్ అంజద్ పాషా (38), మహ్మద్ పాషా (45), షెక్ ఖరీముల్లా (44), మహ్మద్ ఫిరోజ్ (25), మహ్మద్ సాది క్ (30), మహ్మద్ గౌస్ పాషా (45) లను పట్టుకొన్నారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎలిగేటి మధుసూదన్ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ బాబులాల్ టీం దాడి చేశారు. తదుపరి చర్యల కోసమై మట్వాడా పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# భూభారతి చట్టాలపై అవగాహన సదస్సు

**పాలకుర్తి, జనవరి 29 (ప్రభాతవార్త) :**

లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో భూభారతిచట్టం, ఇతర భూచట్టాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్, భూభారతి చట్టం రూపకర్త భూమి సునీల్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ రైతులకు భూ భారతి చట్ట ప్రాముఖ్యతను వివరించారు. ఈచట్టం ద్వారా భూరికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, భూ హక్కుల పరిరక్షణకు ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. కోదండరెడ్డి మాట్లాడుతూ భూచట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను తెలుసుకోవడం ద్వారా భూసమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనగలరని, రైతులకు న్యాయపరంగా ఎంతగానో సహాయపడుతుందని వివరించారు. భూభారతి చట్టం రూపకర్త భూమి సునీల్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా భూరికార్డుల నిర్వహణ, పరిరక్షణతోపాటు భూవివాదాల పరిష్కారం వంటి అంశాలు ఎలా సులభతరం అవుతాయో వివరించారు. రైతులు ఈచట్టం ద్వారా పొందగల ప్రయోజనాలను వివరించారు. కోదండరామ్ మాట్లాడుతూ భూ సంస్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. రైతుల హక్కులను పరిరక్షించడానికి భూ చట్టాలలో మార్పులు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. భూభారతి చట్టం అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ కుమార్ సింగ్, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, రైతుసోదరులు, యువ నాయకులు, యువ రైతులు, మహిళ రైతులు, తదితరులు, పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- బీజేపీ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి**

**బచ్చన్నపేట, జనవరి 29 (ప్రభాతవార్త) :**

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక సంక్షేమపథకాలపై పేదప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన జనవరి 26 గడిచిపోయినప్పటికీ సంక్షేమపథకాలు మాత్రం ప్రజలకు చేరలేదని భారతీయ జనతాపార్టీ మండలపార్టీ అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టుపేరుతో సంక్షేమ పథకాలను ప్రతీమండలంలో కేవలం ఒక్క గ్రామానికి మాత్రమే పరిమితం చేస్తూ ఆగ్రామంలో కూడా అర్హులైన వారందరికీ పథకాలు వర్తింప చేయకుండా నిమిత్త మాత్రంగా నియామక పత్రాలపేరు మీద కాలయాపన చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి తీసుకున్న ఏ నిర్ణయం కేవలం స్థానిక సంస్థల ఎన్నికలలో వేసే ఎత్తుగడ మాత్రమేనని, ప్రజల సంక్షేమాన్ని కోరుకోవట్లేదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ విషయంలో పూర్తి సమాచారం ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ అందరికీ రుణమాఫీ, రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా కేవలం పైలట్ ప్రాజెక్టు పేరుపెట్టడం సమంజసం కాదని ఆత్మీయభరోసా పేరుమీద నిరుపేద మహిళలకు 12వేల రూపాయలను అందించే దాంట్లో కూడా అర్హులు కాకుండా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్నారు. దానికి ఉపాధి హామీపథకంలో 20రోజులు పనిచేసి ఉండాలని నిబంధన సరైనదికాదని దానిని ఎత్తివేసి అర్హులైన ప్రతిపేద మహిళలకు ఈపథకం చేరేలా చూడాలని, సంక్షేమపథకాలలో కనీసం ఒక్కదానిని కూడా అమలుచేసే చిత్తశుద్ధి అధికార పార్టీకి లేదన్నారు. పేరుకి గ్రామసభలు పెట్టారు కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గాని లేదని గ్రామసభలు తూతూ మంత్రంగా అర్హుల జాబితాను చదివినట్లుగా ప్రజలను



నమ్మించారు. సంక్షేమ పథకాల అందచేయడంలో అక్కడక్కడ చేతివాటంలు మొదలయ్యాయని ఆరోపించారు. కేవలం కాలయాపన కోసమే మాటలు మారుస్తూ పథకాల అమలు రేపు మాపు అని చెప్తున్నారని అధికార పార్టీ నేతలే వారి యొక్క అసమర్థతను ఒప్పుకుంటున్నారని సరిచేసేవిధంగా స్థానిక నాయకులుగాని ప్రభుత్వంగానీ పనిచేయాలనిలేని ఎడల పేదల పక్షాన అధికార పార్టీ నాయకుల నిలదీతలు తప్పవని భారతీయ జనతాపార్టీ సమక్షంలో ఊరూరా ఉద్యమిస్తుందని వెల్లడించారు.

# అన్నివర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ పాలన

**బచ్చన్నపేట, జనవరి 29 (ప్రభాతవార్త) :**

అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీపాలన సాగిస్తోందని సాల్వపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలం దరికీ సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులజారీ పథకాలను అర్హులకు అందించి పథకాలను సంక్షేమఫలాలు, ప్రయోజనాలు ప్రతిఒక్కరికీ అందడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకుంటామనే వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈజీఎస్ కూలీలకు నిబంధనల మేరకు సోమవారం వారివారి ఖాతాల్లో ఆరువేల రూపాయల చొప్పున జమఅవుతాయన్నారు. ఇందిరమ్మ



ఇంటి కింద 5లక్షల రూపాయలు మంజూరు అవుతాయన్నారు. నిరుపేద అర్హులకు ప్రతీసంక్షేమ పథకం అందుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించి రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతామన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులందరికీ రేషన్‌కార్డు మంజూరు చేసిన ఘనత దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పేదవాడి ఇంటికల నెరవేరిందన్నారు. జనగామలో డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి ద్వారానే జనగామ అభివృద్ధి చెందుతుందని వారన్నారు.

# బహిరంగసభను విజయవంతం చేయాలి

**రఘునాథపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త) :**

సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 4వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు వద్ద గల కామాక్షి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో సిపిఐ పార్టీ నాయకుడు తూడి రేణుబాబు ఆధ్వర్యంలో మండలకమిటీ సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో సిపిఐపార్టీ శతాబ్ది వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్ నుండి నెహ్రూ పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యిందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చినట్టుగా ఆరుగ్యారంటీ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐపార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, మండల నాయకులు గందె వెంకటేశ్వర్లు, జనిగల అంజయ్య, ముప్పిడి ఎల్లయ్య, తుడి శ్రీనివాస్, బాల్నే ఉదయ్, చాట్ల లక్ష్మీనర్సు, చిట్యాల ఉప్పలయ్య, పసుల దానియేలు, బాల్నే చరణ్,సురుగు రమేష్, బిర్రు నాగేష్, దైద దానియల్ పాల్గొన్నారు.




## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# విజయవంతంగా ముగిసిన కబడ్డీ పోటీలు

**జనగామ టౌన్, జనవరి 29 (ప్రభాతవార్త) :**

ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్టన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నటువంటి కబడ్డీ క్రీడ విజయవంతంగా ముగిసింది



కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ తోటహృతిక్ మాట్లాడుతూ ఈరోజుతో మూడో రోజు క్రీడాలు కొనసాగుతున్నాయి అన్నారు. కబడ్డీ క్రీడోత్సవం బుధవారం ఫైనల్ మ్యాచ్ జరిగాయి. అందులో విన్నర్స్‌గా మైనారిటీ కళాశాల విద్యార్థులు రన్నర్స్‌గా సిజేఐటీఎస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గెలుపొందారన్నారు. విద్యార్థులు చాలాఉత్తేజంతో ఉల్లాసంతో ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఆటలు ఆడారన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఏబీవీపీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు అలాగేరేపు క్రికెట్ టోర్నమెంట్స్ సెమీఫైనల్ ఫైనల్‌మ్యాచ్ జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఇంచార్జ్ గుంటుపల్లి కార్తీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమర్, మహేందర్ నితీష్, గణేష్,సాయి, దుర్గ ప్రసాద్, శ్రవణ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి వినతిపత్రం అందజేత

**పాలకుర్తి, జనవరి 29 (ప్రభాతవార్త) :**

పాలకుర్తిలో భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డికి మంచుప్పుల గ్రామానికి చెందిన దళితులు



సాదిక్ అలీ న్యాయవాది ఆధ్వర్యంలో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం వినతిపత్రం అందజేశారు. చాలా ఏళ్లుగా తమ న్యాయమైన పోరాటాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వమైన సమస్యను తీర్చాలని వారు ఎమ్మెల్యేను కోరారు. నెలరోజుల్లోపు తమ సమస్యలను పరిష్కారం చేయకపోతే ఆందోళన చేపడుతామని దళితులు అనంతరం గ్రామస్తులు మీడియాతో తెలిపారు. ప్రజాపోరాటమే శరణ్యం అని అలాంటి అవకాశం లేకుండా ఎమ్మెల్యే పల్లెను సందర్శించాలని కోరారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూత

**రఘునాథపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త) :**

చిన్ననాటి స్నేహితుని భార్య ఇటీవల మృతి చెందడంతో స్నేహితులు ఆ కుటుంబానికి చేయుతనందించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదో తరగతి విద్యను అభ్యసించిన శ్రీనివాస్ భార్య సురుగు వరలక్ష్మి మృతిచెందింది. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు మృతురాలు కుటుంబానికి రూ. 25వేలు ఆర్థికసహాయం అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మృతుల కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి.రంజాన్, శంకర్ రెడ్డి, వీరస్వామి, పెద్దగునిరాజు, నాగరాజు, వేణు, మల్లేశ్వరరావు ఆదిలక్ష్మి సుజాతగీత తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్‌పై కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర బుధవారం భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండి వైఖరితో,అసమర్థ పాలనతో మంగళవారం కేంద్ర హోం సహాయక శాఖ మంత్రివర్యులు,భారతీయ జనతా పార్టీ నాయకులు బండి సంజయ్ కుమార్



దిష్టిబొమ్మను దహనం చెయ్యగా దాని నిరసిస్తూ వారి మొండి వైఖరిని ఎండగడుతూ బుధవారం నిరసన వ్యక్తం చేసి అలాగే కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 66 అబద్దాల హామీలతో గద్దెనెక్కి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ కృషి చేస్తే దానికి కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఎంపిక చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతున్నారు అని తెలియజేశారు.పుట్టినప్పటి నుండి చచ్చే వరకు ఓటు వేయని వ్యక్తి అలాగే ప్రజాస్వామ్యంతో నడిచే దేశంలో ఉంటూ ప్రజాస్వామ్యాన్ని నమ్మని వ్యక్తి గద్దర్‌కు పద్మశ్రీ ఇవ్వబోమని తెలియజేసిన బండి దిష్టి బొమ్మను దహనం చేయడం సిగ్గుచేటు అని అలాగే గద్దర్ మీద ఉన్న 35 కేసులు కాంగ్రెస్ పార్టీ పెట్టినవే అని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శమని తెలియజేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని యెడల ప్రజల తరపున నిలబడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని నిరసన కార్యక్రమాలను ఉద్రిక్తం చేస్తామని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు రవీందర్ సింగ్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ విద్యార్థుల క్షేత్ర పర్యటన

నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త

బాలాజీ విద్యా సంస్థలలో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్,అక్షర ద స్కూల్ పాఠశాల విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటనలో భాగంగా కుమ్మరి బట్టిని సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా



పట్టణంలోని సర్వాపురంలో కుమ్మరి వారు చేస్తున్న కుండల తయారీలోని సృజనాత్మకతను ప్రత్యేకంగా చూసి అర్థం చేసుకున్నారు.కుండలు తయారు చేసే చక్రం తిప్పుతూ కుండలు తయారు చేయడం నేర్చుకున్నారు.ఈ సందర్భంగా కుమ్మరి గణేష్ కుండల తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ వారితో స్వయంగా చేపించారు.అనంతరం అంగడీ సెంటర్లో గల కమ్మరి కొలిమిని సందర్శించి ఇనుప వస్తువులైన కత్తి, గొడ్డలి వంటి పనిముట్లు తయారు చేసే విధానాన్ని వీక్షించారు.ఈ పర్యటనలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ జి.భవాని, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జంతువుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

### -స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ

చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త

సమాజంలో మనుషులతో పాటు జీవిస్తున్న జంతువుల సైతం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులకు వివిధ రకాల పోటీలు




నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ జంతువులు విశ్వాసానికి నమ్మకానికి నిలయంగా ఉంటాయన్నారు. అలాంటి వాటిని ప్రేమించి ఆదరించడం మంచిదన్నారు. పర్యావరణంలో జంతువుల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. అలాంటి వాటి సంరక్షణ చర్యలు ప్రాథమిక దశలోనే తీసుకోవాలన్నారు. కాగా గ్రామంలోని ప్రభుత్వ పశువైద్య శాలలో రెబిస్ టీకాలు అందించే కార్యక్రమం చేపట్టారు.

-విద్యార్థులకు స్టడీ మెటిరీయల్ అందజేత....

కాగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనందించేందుకు పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు రమాదేవి ముందుకు వచ్చారు. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో 38మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను స్పెషల్ ఆఫీసర్ చేతుల మీదుగా అందించారు. అలాంగే విద్యార్థుల సౌకర్యార్థం నీటి ఎద్దడి తీర్చేందుకు వంద లీటర్ల సామార్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకును పాఠశాలకు అందించారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు సంతోషం వ్యక్తం చేసి హిందీ ఉపాధ్యాయురాలుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాని, పశువైద్యాధికారులు డా.మంజిలాల్, రాధిక, పాఠశాల హెచ్‌ఎం జయ, పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం బాధ్యుడు పరికి మధూకర్, ఉపాధ్యాయులు సునిత, శశిధర్, బాలాజిరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మొగిళి తదితరులు పాల్గొన్నారు.


## లక్ష డప్పులు వెయ్యిగొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త

ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లబెల్లి మండల అధ్యక్షులు మేఘంమాదిగ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రుద్రగూడెం గ్రామంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రధాన కార్యదర్శి గంగారపు వినయ్‌మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమార్పిఎస్ సీనియర్ నాయకులు బొట్ల ప్రతాప్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల పవన్‌మాదిగ, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్‌మాదిగ, ఎమార్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు కొయ్యడ కుమారస్వామి పాల్గొన్నారు.



## నర్సంపేట వార్త




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## బావిలో దూకి మహిళా ఆత్మహత్య యత్నం

చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త

బావిలో దూకి మహిళా ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం నెలకొంది. స్థానికుల కథనం



మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారు ఈర్యతండాకు చెందిన అజ్మీర మంగమ్మ కుటుంబానికి మరొకరితో భూ సమస్యలు ఉండేవన్నారు. ఈ సమస్యలు నెలలు గడుస్తున్నా పరిష్కారం కాలేదన్నారు. దీంతో మనస్థాపానికి గురై క్షణికావేశంలో సదరు మహిళా కొసవాడ సమీపంలోని పాతపోచమ్మ ఆలయం వద్ద ఉన్న బావిలో దూకి ఆత్మహత్య యత్నానికి పాల్పడిందన్నారు. వెంటనే గమణించిన బొంత సురేష్ అనే వ్యక్తి సంబంధిత పోలీసులకు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అక్కడే చేరుకున్న వారు బావిలో దూకిన మహిళను చాకచక్యంతో కాపాడి ఒడ్డుకు చేర్చారు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఫిబ్రవరి 2న హన్మకొండలో జరిగే బీసీల సభను విజయవంతం చేయాలి

దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త

ఫిబ్రవరి 2న హన్మకొండలో జరిగే బీసీల సభను విజయవంతం



చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అద్యక్షుడు పొన్నం మొగిళి ముదిరాజ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డా.బండ ప్రకాష్‌ముదిరాజ్ ఆదేశాలతో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో హన్మకొండ ఆర్ట్స్ కళాశాలలో జరుగబోయే బీసీల సభను విజయవంతం చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీల హక్కుల కోసం అట్రాసిటి చట్టం తేవాలన్నారు. బీసీ విద్యార్థులకు పూర్తిగా ఫీజురియంబర్స్‌మెంట్ చెల్లించాలన్నారు. చేతి కులవృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలన్నారు. బీసీ పేద బిడ్డలకు ప్రభుత్వ భూములు పంపిణి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్‌ముదిరాజ్, నీరటి సదానందం ముందిరాజ్, పల్లె రమేష్‌ముదిరాజ్, ముత్యాల స్వామి, ముదిరాజ్, జెట్టబోయిన రాజుముదిరాజ్, బండారి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేమును విజయవంతం చేయండి

నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త

జనవరి 30రోజున జనగాం జిలాలో జరుగు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీసీ బీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నర్సంపేట డిపో నాయకులు గొలనకొండ వేణు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి ఆర్టీసీ తెలంగాణ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.నిరంజన్ ముఖ్య అతిథిగా,వరంగల్ రీజినల్ సెక్రెటరీ సాంబయ్య విచ్చేసి ప్రసంగించెదరు అని ఆయన అన్నారు.కావున వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన 9 డిపోల ఆర్టీసీ బీసీ ఉద్యోగులు సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశం జనగామ పట్టణంలోని విజయ మినీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమగునని వేణు అన్నారు.

## ఓవర్ మెన్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

*కోల్ బెల్ట్, జనవరి 29, ప్రభాతవార్త*



సింగరేణిలో అన్ని ఓవర్ మెన్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు తోట రామ్ చందర్, ఆసిఫ్ పాషా లు డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి ఏరియా కేటీకే 5 ఇంక్లైన్ గనిలో కార్మికుల సమక్షంలో గని మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ మైనింగ్ సర్దార్లుగా పనిచేస్తున్న (డిప్లొమా) వారిని వెంటనే ఓవర్ మెన్ బి గ్రేడ్ ఇవ్వాలని అన్నారు. సింగరేణిలో అన్ని ఓవర్ మెన్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, అలాగే ఓవర్ మెన్ ఖాళీలు లేకుంటే సీనియర్ మైనింగ్ సర్దారులతోటి ఓవర్మెన్ డ్యూటీ ఎందుకు చేయిస్తున్నారని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. సింగరేణిలో అందరికీ క్యాడర్ స్కీం అమలు చేసినట్టు మైనింగ్ సర్దార్లను (డిప్లొమా)కూడా అమలు చేయాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో గని మేనేజర్ల ద్వారా సి అండ్ ఎండి కి అందే విధంగా మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఆసిఫ్ పాషా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ, తోట రామచందర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్, అన్ని గనుల మైనింగ్ సిబ్బంది పిట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**అదుపులోకి ఏడుగురు వ్యక్తులు**

**రూ 4950 స్వాధీనం**

*చిట్యాల, జనవరి 29 :*

మండలంలోని జూకల్ గ్రామంలో బుధవారం పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు సెకండ్ ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. గ్రామానికి చెందిన ఏడుగురు పేకాట రాయుళ్లు పుట్టపాక రాజు, సూర నరేందర్, గుర్రం హరీష్, మాదాసు స్వామి దాసు, ఓదెల రాజేష్, మహేందర్, దేవునూరి లక్ష పతి లు అదే గ్రామానికి చెందిన సూర సౌదయ ఇంటి వద్ద పేకాట ఆడుతుండగా దాడులు జరిపి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. వారి వద్ద నుండి సెల్ ఫోన్లు, రూ 4950 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు.

## ఆర్టిజన్ మానేటి నాగరాజు కుటుంబాన్ని ఆదుకుంటాం

**కేటీపీపి సిఈ ప్రకాష్**

*గణపురం జనవరి 29. ప్రభాతవార్త*

కేటిపిపి ఆర్టిజన్ మానేటి నాగరాజు కుటుంబాన్ని ఆదుకుంటామని కెటిపిపి సిఈ ప్రకాష్ అన్నారు.బుధవారం కేటీపీపి సర్వీస్ బిల్డింగ్ నందు ఇటీవల మరణించిన ఆర్టిజన్ కార్మికుడు మానేటి నాగరాజు సంతాప సభ ఆర్టిసన్ కార్మికులు నిర్వహించాగ కెటిపిపి చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆర్టిజన్ కార్మికుడు నాగరాజు మరణించడం బాధాకరం అని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్టిజన్ కార్మికులకు కేటీపీపి లో నిర్వహిస్తున్న అక్యూపేషనల్ హెల్త్ చెక్ అప్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, హెల్త్ విషయాల్లో జాగ్రతగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు, డి. ఈ లు ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు, వివద ట్రేడ్ యూనియన్ నాయకులు, ఓ ఎమ్ ఆర్టిజన్ కార్మికులు,ఆర్టిజన్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలను పరామార్శించిన బి ఆర్ఎస్ నాయకులు

*చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త :*

చిట్యాల, తిరుమలాపురం గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ లు బుధవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ కుమార్తె ఇటీవల మృతి చెందింది, అలాగే సామల జగన్నాథం అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. తిరుమలాపురం గ్రామానికి చెందిన నాగిరెడ్డి కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, మాజీ ఎంపీటీసీ జంబుల తిరుపతి, నాయకులు బైరం భద్రయ్య, ఆరేపల్లి సమ్మయ్య, కంచర్ల కుమారస్వామి, కూస ప్రశాంత్ రెడ్డి, కట్టె కోళ్ల రాజు తదితరులు ఉన్నారు.

## డిపెండెన్స్ ఉద్యోగ బాధితులకు న్యాయం చేయాలి

**తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం**

*కోల్ బెల్ట్, జనవరి 29, ప్రభాతవార్త:*



సింగరేణి కారుణ్య నియామకంలో డిపెండెన్స్ ఉద్యోగ బాధితులు మారు పేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామేర గట్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం బాతాల రాజన్న భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి దళారి పాత్ర పోషిస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం తలపెడుతున్నాయని గత ప్రభుత్వం సింగరేణి ఎన్నికలలో ప్రచారంలో భాగంగా సింగరేణిలో మారుపేరులతో ఉద్యోగం చేస్తున్న కార్మికులకు పేర్లను సరిచేస్తామని పెండింగ్లో ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా గత ప్రభుత్వం పరిష్కరించలేదని, 2023లో జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలలో సింగరేణి వ్యాప్తంగా బహిరంగ సభలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సింగరేణి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని మా ప్రభుత్వం వస్తే సింగరేణి కార్మికులకు సమస్యలైన సొంత ఇంటి పథకం ఇన్కమ్ టాక్స్, మారు పేర్లు మరియు పెండింగ్లో ఉన్న కార్మికులు ఎదుర్కొంటున్న విజిలెన్స్ సమస్యలను, ఐదు నూతన అండ గ్రౌండ్ గనులు తవ్వి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమిస్తామని సింగరేణి క్యారీడర్లో బొగ్గు ఆధారిత పరిశ్రమలు నెలకొల్పుతామని , కార్మికులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అందుకు సింగరేణి వ్యాప్తంగా కార్మిక వర్గమంతా కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎంపీలను గెలిపించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ పాలన సంవత్సరం పూర్తి చేసుకుంది కానీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని గత ప్రభుత్వం విధానాలనే కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని, సింగరేణిలో గత 8 సంవత్సరాల కాలం నుండి దాదాపు 1000 మంది కార్మికులు మారు పేర్లు విజిలెన్స్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తే తమ వారసులకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారన్నారు సింగరేణి గుర్తింపు సంఘం మరియు ప్రాతినిధ్య సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఉద్యోగుల సంఘం నాయకులు దాసరి జనార్ధన్, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, బండి బాబు, శ్రీధర్, జయశంకర్, నరసింహారెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యూమరేటర్లకు గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలి

*చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తయింది. సర్వేలో పాల్గొ న్న ఎన్యుమ రేట్లకు , సర్వే అంశాలను డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేర కు బుధవారం ఎంపీడీవో జయశ్రీ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పూర్తయి సుమారు 45 రోజులు గడిచినప్పటికీ ఇప్పటివరకు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ అధికారులు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, సర్వేలో పాల్గొన్న ఎన్యుమారేట్లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు గౌరవ వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు. పిఆర్టియు యూనియన్ బాధ్యులు ఉన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు**

**ఎస్ఐ రేఖ అశోక్ సాయి**

**చైతన్య ఐపీఎస్ జన్మదిన సందర్భంగా**

**విద్యార్థులకు ప్యాడ్ ల పంపిణీ**

*గణపురం జనవరి 29 ప్రభాతవార్త*



కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదినం సందర్భంగా కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా గాంధీ, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని ఎస్ఐ రేఖ అశోక్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ అనంతరం సాయి చైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ లావణ్య, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే. భరత్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, కోటగుళ్లు పరిరక్షణ కమిటీ సభ్యుల బృందం పాల్గొన్నారు.

## టాటా ఏసీ బైక్ ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

*రేగొండ, జనవరి 29 ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాల ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో చిట్యాలకు వెళ్లే దారిలో గడిపల్లికి చెందిన పత్తి కృష్ణ రెడ్డి తన వ్యక్తిగత పని ముగించుకొని బైక్ పై వస్తుండగా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన కొల రాము తన టాటా ఎస్ వాహనం స్థానిక గుడ్ లైఫ్ స్కూల్ నుండి పోలీస్ స్టేషన్ వైపు వెళ్తున్న క్రమంలో ఎదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో బైక్ పై ఉన్న కృష్ణారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న బ్లూ కోర్ట్ కానిస్టేబుళ్ళు నరేష్, అరుణ్ కుమార్ లు బాధితున్ని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. టాటా ఏస్ వాహనాన్ని, ద్విచక్ర వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు.





# ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీపై శిక్షణ

మహబూబాబాద్,జనవరి29,(ప్రభాతవార్త): ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలపై బుధవారం స్థానిక ఐఎంఏ హాల్లో ఏఎన్ఎంలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాతా శిశు మరణాల రేటు తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని, ఎంసిహెచ్ పోర్టల్ వంటి సంస్థాగత ప్రసవాలను పెంచడానికి దోహదం చేసిందని మాతృ మరణాలు తగ్గించగలిగామని




పేర్కొన్నారు. దాదాపుగా 20 నుండి 30శాతం గర్భాలు అధిక ప్రమాద వర్గానికి చెందినవని ఈ శిక్షణ ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు తమ విధి నిర్వహణలో నైపుణ్యాలను పెంపొందించుకొని హై రిస్క్‌గా ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి సలహాలు అందించుటకు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఆర్మాన్ సంస్థ శిక్షకురాలు డాక్టర్ సౌజన్య, టెక్నీషియన్ ప్రసాద్, జిల్లా డిప్యూటి మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకుల కె.వి రాజు, పురుషోత్తం, అరుణ్‌కుమార్, సామిత్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఉమాకర్, అరుణ్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్,జనవరి29,(ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ సాయిచరణ్, వెంకట్‌రెడ్డిలు అన్నారు. రోడ్డుభద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని కురవిగేట్ వద్ద క్యాబ్, డిసిఎం అసోసియేషన్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు అవగాహన కల్పిస్తూ పొగమంచులో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు,ఓవర్ లోడ్ వల్ల జరిగే ప్రమాదాలు, వాహనాల పత్రాలు, సీటుబెల్ట్, హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో, డిసిఎం, క్యాబ్ యూనియన్ డ్రైవర్స్, ఓనర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ్ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్,జనవరి29,(ప్రభాతవార్త):



రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ్‌లో భాగంగా బుధవారం మండలంలోని కంబాలపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్.ఎం రమేష్‌బాబు సంబందిత రాస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 10వరకు ఈ కార్యక్రమం కొనసాగనుందన్నారు. ఇందులో విద్యార్థులు వివిధ రకాల కృత్యాలను నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా వర్షపు నీటిని నిల్వ చేసే గుంతలు, వాటర్ కన్జర్వేషన్, వాటర్ ఇన్ఫిల్ట్రేషన్ రేట్, సింగిల్ రింగ్ పద్ధతి, డబల్ రింగ్ పద్ధతి వంటివి నిర్వహించాల్సి ఉంటుందన్నారు. దీనికి గైడ్ టీచర్‌గా రూప్సీ వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహన్‌లి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, శిభారాణి, సతీష్, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, వెంకటేశ్వర్లు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్‌లైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

బయ్యారం,జనవరి29,(ప్రభాతవార్త):



బయ్యారం మండలంలోని గంధంపల్లి, కొత్తపేట గ్రామాల ప్రజలు మంచినీటి కోసం గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి కొరతతో బాధపడుతున్న క్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ సమస్యను ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వివరించారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పనులను త్వరగా పూర్తి చేయించి బుధవారం ఉదయం మంచినీటి పైప్‌లైన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడియాల వెంకటరామయ్య, రామ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు, రవి, గట్టు శ్రీను, అన్నపూర్ణ, సురేష్, సాయి, సత్యం, రాంబాబు, అశోక్‌రెడ్డి, శ్రీను, సంతోష్, యాకుబ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 13వరకు కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమాలు

మహబూబాబాద్,జనవరి29,(ప్రభాతవార్త): నేటి నుండి ఫిబ్రవరి 13వరకు జిల్లాలో జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లెప్రసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 30న గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన దినోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో లెప్రసి రోగులను ప్రేమతో ఆదరించాలని, భారతదేశం నుండి ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని తద్వారా మన ఆశయం నెరవేరుతుందని తెలిపారు. జిల్లాలో కుష్ఠు వ్యాధి గ్రస్తులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేస్తూ చికిత్స తీసుకోకపోతే అంగవైకల్యాలు సంభవిస్తాయని తెలిపారు.

## సంత్ సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

బయ్యారం,జనవరి29,(ప్రభాతవార్త):



సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీల ఐక్యవేదిక సంఘాల నాయకులు కోరారు. బుధవారం ఎల్‌హెచ్‌పిఎస్, నంగారబేరి కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారికంగా ఎలా జరిపారో ఇప్పుడు కూడా అదే విధంగా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా జరుపాలని, వేడుకలకు నిధులు ప్రకటించాలన్నారు. అధ్యక్షుడు ధరావత్ నాగునాయక్, రాజేష్, జగన్, శ్రీను, వీరన్న, సునిల్, గోపాల్, రేవంత్, గోపాల్, ప్రసాద్, వెంకటేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు బంగారు పతకం తెచ్చిన ఏఆర్ కానిస్టేబుల్ లింగన్న

మహబూబాబాద్ టౌన్,జనవరి29,(ప్రభాతవార్త):



కరీంనగర్‌లో జరుగుతున్న మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో పది కిలోమీటర్ల పరుగుపందెంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఏ.ఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న లింగన్న బంగారు పతకాన్ని గెల్చుకున్నారు. కేవలం 34నిమిషాల్లోనే పదికిలోమీటర్ల పరుగును పూర్తిచేసి బంగారు పతకం సాధించడంతో మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఏ.ఆర్ కానిస్టేబుల్ లింగన్నను అభినందించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మహబూబాబాద్ రూరల్,జనవరి29,(ప్రభాతవార్త):



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అన్నారు. బుధవారం మహబూబాబాద్‌కు చెందిన ఇస్లావత్ రమేష్ రూ.10వేలు విరాళంగా ఇచ్చి మొక్కలను ఏర్పాటు చేయడంతో అతన్ని అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో రోజురోజుకు కార్పొరేట్‌కు దీటుగా పోటీ పడుతున్న క్రమంలో ఇంటర్మీడియెట్ బోర్డు శ్రీకృష్ణ ఆదిత్య కమిషనర్ సారథ్యంలో కళాశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినిలు మంచి ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. అధ్యాపక బృందం రియాజ్, రవికిరణ్, చొప్పరి శ్రీనివాస్, బి.శ్రీను, నవీన్, సరిత, భార్గవి, సృజన, సురేందర్, పర్వీన్‌బేగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లు స్వాతి, కిరణ్‌కుమార్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి29,(ప్రభాతవార్త):



సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ కోరారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని గిరిజన సంక్షేమశాఖ బాలుర వసతిగృహం వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న తిరుమలరావు ఉదయం 10గంటలు అయినా హాస్టల్‌కు రావడం లేదని సమయపాలన పాటించకుండా అక్కడ ఉన్న ఏఎన్ఎంతో హాస్టల్‌ను నిర్వహిస్తున్నాడన్నారు. విద్యార్థులకు అందుబాటులో లేకుండా తన సొంత పనులకు సమయాన్ని వెచ్చిస్తున్నాడన్నారు. విద్యార్థులకు సరైన భోజన వసతి కల్పించడం లేదని అన్నారు. వెంటనే అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధరావత్ హతీరాంనాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేగం కన్నా ప్రాణం మిన్న

మరిపెడ,జనవరి29,(ప్రభాతవార్త): వేగం కన్నా ప్రాణం మిన్న అని తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని మరిపెడ సిఐ సట్ల రాజ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించకూడదన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సతీష్, సంతోష్, సీరోలు ఎస్సై నాగేష్, పోలీసులు పాల్గొన్నారు.

## కెరీర్ కౌన్సెలింగ్, గైడెన్స్‌లో శిక్షణ

మహబూబాబాద్ రూరల్,జనవరి29,(ప్రభాతవార్త): డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కెజిబివిలలో ఒక్కో స్కూల్ నుండి ఉపాధ్యాయునికి కెరీర్, కౌన్సిలింగ్‌లో శిక్షణ కార్యక్రమం ఈనెల 30,31తేదీల్లో హోలీఎంజెల్స్ హైస్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక చేయబడిన స్టాంగ్ టీచర్‌లను ఉదయం 9గంటలకు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి..!

## విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం

## పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు

తొర్రూరు,జనవరి 29,ప్రభాతవార్త

తొర్రూరు మండంలోని హరిపిరాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలపై ఉపాధ్యాయులు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న కీచక ఉపాధ్యాయులపై చట్టరీత్య కఠినంగా శిక్షించాలని విద్యార్థి తల్లిదండ్రులు బుధవారం ఆగ్రహం వ్యక్త చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు గత రెండు నెలల నుండి ఈ పాఠశాలలో చదువుకున్నటువంటి మా అమ్మాయిలను ఉపాధ్యాయులు నానా రకాలుగా ఇబ్బందులను సృష్టిస్తూ ఇష్టారాజ్యంగా ఉపాధ్యాయలు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాబుద్దులు నేర్పి విద్యార్థులను ఉన్నత స్థానంలో ఉంచాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం



ఆందోళన కలిగిస్తుందని ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలకు మా పిల్లలను ఎలా పంపించాలని భయాందోళనకు గురవుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి ఘటనలకు బాధ్యులైన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకొని పిల్లలకు న్యాయం చేయాలని మరోసారి ఇలాంటి సంఘటనలు పురావృత్తం కాకుండా చూడాలని ఉన్నత అధికారులను కోరడం జరిగింది. ఇట్టి సమస్యపై పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని వివరణ కోరగా గత రెండు రోజుల క్రితం గ్రామానికి సంబంధించిన కొంతమంది యువజ సంఘం నాయకలు ఇట్టి సమస్యలను దృష్టికి తీసుకురావడం జరిగిందని దీనిపై సమగ్ర విచారణ చేపట్టే సమయంలోనే బుధవారం విద్యార్థుల తలిదండ్రులు పాఠశాలకు వచ్చి ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు,స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివరణ,స్థానిక ఎంఈఓ బుచ్చయ్యను వివరణ కోరగా డిఈఓ ఆదేశాలమేరకు మరిపెడ ఎమ్ఈఓ ఇట్టి సంఘటనపై సమగ్ర విచారణ చేపడుతున్నారని విచారణ అనంతరం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తొర్రూరు వార్త

## డిప్యూటి డైరెక్టర్‌ను కలసిన నాయకులు

చిన్నగూడూరు,జనవరి 29,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటి అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేశిరాంనాయక్‌ను బుధవారం తెలంగాణ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, సేవాలాల్ సేన చిన్నగూడూరు మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్‌నాయక్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులపై అసభ్య పదజాలాన్ని ఉపయోగించిన లైన్‌ఇన్‌స్పెక్టర్

### -రైతులపై దౌర్జన్యానికి దిగిన విద్యుత్ సిబ్బంది

చిన్నగూడూరు,జనవరి29,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతే రాజు అని చెబుతున్నప్పటికీ విద్యుత్‌శాఖలో పనిచేసే కొందరు ఉద్యోగులు మాత్రం రైతులపై అసభ్య పదజలాన్ని ఉపయోగించి అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితె.. మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండలానికి చెందిన లైన్ ఇన్‌స్పెక్టర్ గత రెండు రోజుల క్రితం మండలంలోని లకావత్ తండాకు చెందిన కొందరి రైతుల మోటారు స్టాటర్‌లను లాక్కొని వెళ్లడంతో రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయని లబోదిబో మంటున్నారు. అప్పు చేసి డబ్బులు తీసుకొచ్చి విద్యుత్‌శాఖకు కట్టి తమ స్టాటర్‌లను తీసుకెళ్లినట్లు సమాచారం. బుధవారం రోజున మండలంలోని జయ్యారం గ్రామానికి వచ్చిన విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ రైతులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు కట్టకపోతే మీ స్టాటర్‌లు లాక్కుంటామని అసభ్య పదజాలంతో రైతులపై దౌర్జన్యానికి దిగడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇదేంటని కొంతమంది రైతులు ప్రశ్నించగా మా పై అధికారులు ఇలాగే వసూలు చేయాలని చెప్పారని నిర్లక్ష్యంగా సమాదానం చెప్పారు. అంతేగాకుండా మీరు ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండని ఇష్టారీతిలో వ్యవహరించారని రైతులు ఆరోపిస్తున్నారు.

ఈ యెడాది అతివృష్టి వల్ల తమ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని మిగిలిన కొంత పంట సాగుచేయగా ఆ పంటకు సరైన ధర లేకపోవడంతో అప్పుల ఊబిలో చిక్కుకున్నామని ఇలాంటి సమయంలో విద్యుత్ అధికారులు ఇలా చేయడం బాధాకరం అని వాపోయారు. రైతులు మిర్చి పంట సాగుచేయగా నాసిరకం విత్తనాలతో పంట దిగుబడి తక్కువగా రావడం జరిగిందని, మమ్ములను అటు వ్యాపారస్థులు మోసం చేస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సమయంలో విద్యుత్ శాఖ వారు మాపై దౌర్జన్యానికి దిగడం సరైంది కాదన్నారు. ఇలాంటి అధికారుల వలన విద్యుత్‌శాఖకు మచ్చ వస్తుందని వెంటనే సదరు లైన్‌ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పోయిన మొబైల్‌ను బాధితునికి అప్పగించిన ఎస్సై

మరిపెడ,జనవరి29,ప్రభాతవార్త:



మున్సిపాలిటి కేంద్రానికి చెందిన వీకేకే సెల్ వరల్డ్ ప్రొప్రైటర్ వంగవీటి కిరణ్ స్థానిక కార్గిల్ సెంటర్‌లో తన మొబైల్ పోయిందని మంగళవారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ ముజఫర్ ఆధునిక పరిజ్ఞానంతో ట్రేస్ చేసి మొబైల్ ఖమ్మంలోని బిచ్చగాళ్ల వద్ద ఉందని తెలుసుకొని మొబైల్ తెచ్చి బాధితులకు అప్పగించారు. దీని విలువ సుమారు 75వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్‌తో పాటు పోలీస్ సిబ్బందిని పలువురు అబినందించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

మరిపెడ,జనవరి29,ప్రభాతవార్త:



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామి పథకంలో జరుగుతున్న పనుల్లో అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని చందా కోండల్‌రావు, మనోజ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం సంబందిత వినతిపత్రాన్ని ఎంపిడివోకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఎల్లంపేట, లక్ష్మితండా గ్రామాల్లో ఐనాల మైసయ్య ఫీల్డ్ అసిస్టెంట్ అనేక అక్రమాలకు పాల్పడుతున్నందున సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామి పనుల్లో పనికి రాని వారికి హాజరువేసి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తున్నారన్నారు. పేద ప్రజల నుండి నూతనంగా జాబుకార్డులు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీలో మొక్కలు నాటకుండానే మొక్కలు నాటినట్లు వ్రాసుకొని డబ్బులు డ్రా చేశారన్నారు. గ్రామ ప్రజలు ఎవరు ప్రశ్నించినా దురుసుగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. ఈ నెల 23న జరిగిన గ్రామసభల్లో అక్రమాలు వెలుగు చూశాయని జిల్లా అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపి డబ్బులు రికవరి చేసి విదుల నుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విరన్న, అజయ్, బాలాజి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పెంకు కార్మికుల వేతనాలు పెంచాలి

బయ్యారం,జనవరి29,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలోని పెంకు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్ల కృష్ణ కోరారు. బుధవారం కార్మికులతో కలసి ర్యాలీ నిర్వహించి తహశీల్దారు బి.విజయకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీల యాజమాన్యాల నిరంకుశత్వాన్ని ఖండించారు. సంఘం నాయకులు రామ్‌సింగ్, ఎస్.కె మధార్, మూతి రాంబాబు, కార్మికులు పాల్గొన్నారు.



## దళిత కుటుంబంపై అనుచిత వాఖ్యలు సరికాదు

దంతాలపల్లి ,జనవరి 29, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని దళిత కుటుంబానికి చెందిన దంపతులపై మాజీ ఎంపిటీసి చేసిన అనుచిత వాఖ్యలు సరికాదని,దళిత కుటుంబాన్ని చులకన భావంతో తులనాడి వారి కుటుంబాన్ని విచ్చిన్నం చేసె విధంగా అవమానించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గపు చర్య అని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు సోమారపు లింగయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దళిత కుటుంబాలను చులకనగా చూస్తే ఎంతటి వారినైనా సహించేది లేన్నారు. ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అరోపించారు. తక్షణమే దళితులను కించపర్చిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని,దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మదు,మండల సలహాదారుడు యాసారపు కమలాకర్,ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు కామ పరుశరాములు,మండల కమిటీ నాయకులు భరత్ పాల్గొన్నారు.

## ఇంచార్జీ ఎంపిడిఓగా యాకయ్య

నర్సింహులపేట,జనవరి 29, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపిడిఓగా బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదే కార్యాలయంలో ఎంపిఓగా విధులు నిర్వర్తిస్తున్న కిన్నెర యాకయ్య బాద్యతలు స్వీకరించారు. ఇప్పటికి వరకు ఎంపిడిఓగా విధులు నిర్వర్తించిన మాధవి గత కొంత కాలంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో బాద్యత రహితంగా ఉంటుందని గ్రామాల ప్రజలనుండి విమర్శలు ఆరోపనలు రావడంతో ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళడంతో ఆమేను హైద్రాబాద్ గ్రామీణ అభివృద్ధిశాఖ కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేసిన క్రమంలో ఎంపిఓగా విధులు నిర్వర్తిస్తున్న యాకయ్య,ఇంచార్జీ ఎంపిడిఓగా విధులు నిర్వహించనున్నారు.



## లక్ష పూలు లక్ష్యంగా....

గూడూరు, జనవరి 29, (ప్రభాతవార్త)

తమ ఇష్ట దైవాల పూజ కోసం భక్తులెవరైనా ఏవో ఆరోజుకు నాలుగు రకాల పూలు సేకరించి దేవతలకు సమర్పించి నిత్య పూజలు కానిస్తారు.




ఇది సర్వ సాధారణ ప్రక్రియ. కాని ఓ భక్తురాలు మాత్రం తన ఇష్ట దైవమైన శివయ్యకు లక్ష పూలతో అర్చన చేసే దీక్ష చేపట్టింది. శివయ్యకు ప్రీతిపాత్రమైన పత్రులు, పూలల్లో ఒకటైన తుమ్మి పూవులను ప్రతి నిత్యం సేకరించి వాటితో పూజలు చేస్తోంది. లక్ష తుమ్మి పూలు లక్ష్యంగా పెట్టుకొని అవి పూర్తయే వరకు తన వ్రతం కొనసాగిస్తోంది. గూడూరుకు చెందిన దేసు రజిత అనే శివ భక్తురాలు నెల రోజులుగా శివయ్యకు తుమ్మి పూలు సేకరించి పూజలు చేస్తున్నది. ఇందు కొరకు ప్రతిరోజు తుమ్మి పూలు దొరికే ప్రాంతానికి వెళ్లి వాటిని సేకరిస్తున్నది. తుమ్మి మొక్కలు వాటి పూలు మరీ చిన్నగా ఉండడం వల్ల వాటిని ఒపికతో రెల్లి మాలలు కట్టి పూజకు ఉపయోగిస్తున్నది. చేను గట్టు వెంట రజిత ప్రతిరోజు ఉదయమే ప్రత్యేకంగా తుమ్మి పూలు సేకరించడాన్ని వాకింగ్ కోసం అటుగా వెళ్లేవారు గమనించి ప్రశ్నించినపుడు తన వ్రతం గురించి చేపుతోంది. ఇప్పటి వరకు యాభైవేల పైచిలుకు పూలు శివయ్యకు సమర్పించినట్లు చెపుతున్న రజిత తన లక్ష్యం శివరాత్రి వరకు పూర్తయే అవకాశం ఉందంటోంది. ఆయుర్వేద మందుల్లోకి వాడే పువ్వుగా తుమ్మి పువ్వుకు పేరుండగా అది దేవుడి మెడలో హారంగా మారి భక్తులకు భగవంతుడికి మధ్య అనుసంధానమవడం గొప్పే కద....

## గ్రామాల్లో ప్రశాంతతకు సహకరించాలి

గూడూరు, జనవరి 29, (ప్రభాతవార్త)



త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ప్రజలు సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించవద్దని గూడూరు సిఐ సూర్య ప్రకాష్ కోరారు. గూడూరు సిఐగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన క్రమంలో బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గిరిధర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో రాజకీయ గొడవలకు, అల్లర్లకు తావివ్వవద్దని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరారు. ప్రధానంగా యువత ఎన్నికల వేళ సంయమనంతో వ్యవహరించాలన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు సురక్షిత ప్రయాణాన్ని కొనసాగించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు దూరంగా ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు నిబంధనలకు లోబడి తమ వాహనాలను రోడ్లపై తిప్పాలన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, చట్టాలను ఉల్లంఘించే విధంగా ఎవరు వ్యవహరించినా చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ వ్యక్తిగత విషయాలను ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లో పంచుకోరాదన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వారు 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలన్నారు. గ్రామాలలో గంజాయి, గుట్కాల వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలాంటి వ్యాపకాలు కొనసాగించే వారి సమాచారం పోలీసులతో పంచుకోవాలని కోరారు. పోలీసు కేసులకు సంబంధించి గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని సిఐ అన్నారు. ఈ నాలుగు అంశాలపై గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో గ్రామగ్రామాన అవగాహన సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలు వెనుక్కు తీసుకోవాలి

గూడూరు, జనవరి 29, (ప్రభాతవార్త)

ప్రజాయుద్ధ నౌక దివంగత ప్రజాకవి గద్దర్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య డిమాండ్ చేసారు. గూడూరులో బుధవారం ఆయన మాట్లాడుతూ సంజయ్‌కుమార్ ఒక వేదికపై గద్దర్‌ను ఒక నక్సలైట్‌గా అభివర్ణించి మాట్లాడడం, తమ ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు ఎలా ఇస్తుందని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఏ రంగంలోనైనా దేశానికి అందించిన సేవలను, చేసిన కృషిని బట్టి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పద్మ అవార్డులు ఇస్తుందని, అది మరచిపోయి సంజయ్‌కుమార్ ఆ విధంగా మాట్లాడడం సరైందికాదని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన ఉద్యమానికి గద్దర్ పాడిన పాటలు ఊపిరిపోసాయన్నారు. అలాంటి ఉద్యమకారుడిని, ప్రజాగాయకుడిని అవమాన పరచే విధంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడడాన్ని తమ సామాజిక అధ్యయన వేదిక ఖండిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకన్న, సిహెచ్ బాలయ్య పాల్గొన్నారు.

## గ్రామ సభలను అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం : కొత్తపల్లి రవి

కొత్తగూడ జనవరి 29 (ప్రభాత వార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కై లబ్ధిదారుల ఎంపిక కోసం జరిపిన గ్రామసభలను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరచిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ



ఎంతో ప్రాధాన్యత, విశేషాలు అధికారాలు గలిగిన ప్రజల గ్రామ సభలను కాంగ్రెస్ పార్టీ చులకన చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం, ఇంటింటికి రేషన్ కార్డు, రైతు భరోసా, పెన్షన్స్ తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం జరిపిన గ్రామసభలలో చోటోగా నిర్వహించి లబ్ధిదారులను ఎందుకు ఎంపిక చేయలేదని ఆయన ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారుల ఎంపికకు అవకాశం ఉన్న ఏకైక మార్గం గ్రామసభలేనని వాటిలో నిర్ణయం తీసుకోకుండా ఆ గ్రామసభలు ఎందుకు నిర్వహించినట్లని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు క్షణానికో తీరుగా మాట్లాడి వారి హుందాతనాన్ని కించపరచుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆగ్గారంటీల అమలుకు పూనుకొని నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు రైతులకు హక్కు పత్రాలు ఉన్న అందరికీ రైతు భరోసాలు ఇవ్వకపోతే ఆందోళన తప్పదని అన్నారు. కొత్తగూడ, గంగారం మండలాల కార్యదర్శి పూనం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలతో ఆడుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన జోష్యం చెప్పారు. ఇంకా సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు గోధి సమ్మయ్య, ఈక బిక్షం మండల నాయకులు కురుసం రంగయ్య, కంగాల పాపయ్య కల్తీ ఎర్రక్క తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ లో ఓ ఎస్ సి విద్యార్థి అడ్మిషన్

కొత్తగూడ జనవరి 29 (ప్రభాతవార్త)

బడి బయటి పిల్లల ఓ ఎస్ సి సర్వే లో,భాగంగా బుధవారం రోజు మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ గుమ్మడి లక్ష్మీ నారాయణ సమక్షంలో మండలం లోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఎట్టి రాహుల్ తండ్రి శ్రీను ను గుర్తించి విద్యార్థి తల్లిదండ్రులకు విద్యా ప్రాముఖ్యత గుర్చి వివరించి.విద్యార్థి రాహుల్ ను ఓపెన్ టెన్త్ లో అడ్మిషన్ చేయించడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి గిరిబాబు, ఏ హెచ్ ఎస్ బాలుర పాఠశాల సి ఆర్ టి వట్టం చందు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతంలో సంక్షేమ పథకాలకు గిరిజనేతరులను లబ్ధిదారులుగా ఎంపిక చేయడం చట్ట విరుద్ధం : ఆదివాసి సేన

కొత్తగూడ జనవరి 29 (ప్రభాతవార్త)

ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, మరియు రైతు భరోసా వంటి నాలుగు పథకాల కు గిరిజనే తరులను లబ్దిదారులగా ఎంపిక చేయడం చట్ట విరుద్ధం అని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుంచ నర్సింగారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణ లో ఆయన మాట్లాడుతూ ఎంపికలో



పేసా గ్రామసభలకు ముఖ్యంగా పే సా 1996 చట్టం మరియు నిబంధనలు, ఎల్ టీ ఆర్ చట్టం, నిబంధనలు పాటించకుండా, గత నాలుగు రోజులుగా జనవరి 21 నుండి 24 వరకు ప్రజాపాలన పేరిట జరిగిన సాధారణ గ్రామసభలలో చదివి వినిపించిన, ప్రచురించిన అర్హుల జాబితాలలో భూబదాలాయింపు నిరోధక చట్టం ఎల్.టి.ఆర్1/59, 1/70, 1359 ఫస్లీ చట్టాలకు విరుద్ధంగా ఉన్నటువంటి గిరిజనేతరుల పేర్లు కూడా జాబితాలో చేర్చారు.ఇది ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధం అని ఆదేశాలతో ఈరోజు జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి ఐ టీ డీ ఏ ఏటూరునాగారం ఆదివాసీ తుడుందెబ్బ వారు మాట్లాడుతూ గౌ.రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారు కూడా ఆదివాసీ సేన సంఘం తరుపున వేసిన గృహలక్ష్మి పథకం కేసు విషయంలో డబ్ల్యు పీ 29444 మరియు 2023 ద్వారా లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అనునది ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా గ్రామసభల ద్వారా చేయాలని ఉత్తర్వులు కూడా ఇచ్చి ఉన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక అనునది పేసా చట్టం మరియు నిబంధనలు, భూబదాలాయింపు నిరోధక చట్టం ఎల్ టీ ఆర్ 1/59, 1/70,1359 ఫాస్లి చట్టాలకు లోబడే జరగాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా అనర్హత కలిగిన గిరిజనేతరులను కూడా ఎంపిక చేసినారు. ఇలా అనర్హత గల గిరిజనేతరులను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం వలన ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వమే అక్రమ వలసలను ప్రోత్సహించినట్లు అవతుంది అని ఆదివాసి సేన నాయకులూ ప్రభుత్వం మరియు అధికారుల తీరును తప్పుబట్టారు. ఇకనైనా పాలక ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పథకాల అమలు విషయంలో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగా మాత్రమే కార్యాచరణ ఉండాలి అని అలా కాని పక్షంలో తమ సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని ఆదివాసి హక్కుల పోరాట సమితి,తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు హెచ్చరించారు కార్యక్రమం లో మండల కో కన్వీనర్స్ వజ్జ రవి,సిద్దబోయిన లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు

## టిఎంఎం జిల్లా కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్

కేసముద్రం, జనవరి 29, (ప్రభాతవార్త)

జాతీయ మాల మహానాడు (టిఎంఎం) జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్‌కు చెందిన బెజ్జం ప్రేమ్‌కుమార్ నియామకమయ్యారు.



ఈమేరకు ఆయన నియామకాన్ని టిఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాలమహానాడు సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రవికుమార్‌కు మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

గూడూరు, జనవరి 29, (ప్రభాతవార్త)

ఇటీవల పితృ వియోగానికి గురైన రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ మండలి మాజీ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బానోతు రవికుమార్‌ను బుధవారం పలువురు పరామర్శించారు. ఈ సందర్భంగా రవికుమార్ తండ్రి బిచ్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని మచ్చర్ల శివారు రేగడితండాకు చెందిన బానోతు రవికుమార్ తండ్రి బిచ్యానాయక్ మూడు రోజుల క్రితం మృతి చెందారు. ఈమేరకు రవికుమార్‌ను పలువురు పరామర్శిస్తున్న క్రమంలో బుధవారం డోర్నకల్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యేలు డిఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్‌లు కూడా రేగడితండాలోని ఆయన నివాసానికి వెళ్లి రవికుమార్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిచ్యానాయక్ చిత్రపటం వద్ద పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# మోని అమావాస్య

## భక్తులతో కిక్కిరిసిన త్రివేణి సంగమం...

**మోని అమావాస్య సంగమ స్నానం అమృతప్రాయం...**

**స్వామి వారి అభిషేకానికి క్యూలైన్లో భక్తులు....**

**భక్తులకు ఇబ్బందులు కల్గకుండా అధికారులు ఏర్పాట్లు**

**కాళేశ్వరం,జనవరి 29, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దక్షిణకాశిగా పేరు గాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో కిక్కిరిసింది మోని అమావాస్య కుంభమేళా జరుగుతున్న వేళ మోని అమావాస్య ప్రత్యేక మైనదిగా పురాణాలు పేర్కొంటున్నాయి మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో యోగ సాధకులు. సాధువులు.ఈ అమావాస్య ను పవిత్రంగా పరిగనిస్తారు

**మోని అమావాస్య రోజు మోనమే మేలు**

శాస్త్రలా ప్రకారం మనుషుల ఆలోచనలకు మూల బిందువు చంద్రుడు బుధవారం అమావాస్య కావడంతో ఈ పవిత్రమైన రోజున చంద్రుని ప్రభావం ఉండదని భక్తుల నోటినుండి వచ్చే మాటలపై నియంత్రణ ఉండదని వీటి నియంత్రణకే పూర్తిగా మోనం పాటించాలని శాస్త్రాలు చెప్పున్నాయి

**మోని అమావాస్య సంగమ స్నానం అమృతప్రాయం**

మోని అమావాస్య పవిత్రదినం కావడంతో నూతనంగా నాగసాధువుల్లో చేరేవారికి దీక్ష ఇస్తారు రావిచెట్టు నీడలో దీపాలు వెలిగించి పితృదేవతలకు తర్పణం కూడా సమర్పించే మంచి రోజని శాస్త్రాలు పేర్కొంటున్నాయి ఇటువంటి మహోత్తర కార్యక్రమానికి ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు





## వేగం కన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలి కలెక్టర్ ప్రావిణ్య




**ప్రభాతవార్తా సుబేదారి:**

వేగంకన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని, తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నార్శు. చిన్న చిన్న నిర్లక్ష్యమైన తప్పిదాల కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వాలంటీర్లకు, స్వయం సహాయక సంఘాలకు జాతీయ రోడ్డు భద్రత వారోత్స వాలలో భాగంగా ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సమావేశా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలు అవగాహన లోపం వలన తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని వాటిని నివారించేందుకు గాను నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ట్రాన్స్పోర్ట్ మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ సహకారంతో ఈ నెల 17 నుండి 31 జనవరి వరకు రోడ్డు భద్రత వారోత్స వాలు నిర్వహింపబడుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో యువతతో పాటు స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహాయక సంఘాలుకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించిన వారమవుతావని తద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని ఆమె అన్నారు. నగరవాసులే కాకుండా ప్రతిరోజు గ్రామీణ ప్రాంతం నుండి వివిధ వాహనాల ద్వారా ప్రయాణించడం జరుగుతుందని ట్రాఫిక్ నిబంధనలు పాటు హెల్మెట్ ధరించడం, సేవించి వాహనాలు నడపడం, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించడం.భారీ వాహనాలు నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు పార్కింగ్ చేయడం మొదలు తప్పిదాల వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని ఆమెతెలిపారు 18 సంవత్స రములు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని అన్నారు. మున్నగు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని ఆమె తెలిపారు. అదేవిధంగా ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా యువ వాలంటీర్లను నియమించి ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించు ప్రమాదాలను నివారించేందుకు, అత్యవసర పరిస్థితిలో యువ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి అదాలత్ వరకు నిర్వహించే అవగాహన ర్యాలీని ప్రారంభించారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా పరిధిలోని గ్రామీణ వాలంటీర్లకు. స్వయం సహాయక సంఘాలకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు దోహదపడగలరని అభిలాషించారు. ఈ సమావేశంలో ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్,ట్రాఫిక్ ఏసిపి ముప్పాల శ్రీనివాస్ ఏపీడి సుధీర్ జిల్లాట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, సిఐ సీతారెడ్డి,నేషనల్ యూత్ అవార్డు గ్రహీత ఆకలపల్లి మధు జేడీఎం శ్రీనివాస్ ఎస్సై రామారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రతీ విద్యార్థీ నూతన ఆవిష్కరణల దిశగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రతీ విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ మీద అవగాహన కలిగి నూతన ఆవిష్కరణల దిశగా టెక్నాలజీని ఉపయోగించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. ఎడోద్వాజ సంస్థ వ్యవస్థాపకుడు, సిఈఓ మధులాష్ బాబు నేతృత్వంలో ప్రారంభమైన ఫ్లో బస్సు (ఫ్యూచర్స్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్) కలాం స్ఫూర్తియాత్ర బుధవారం జనగామ జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల/ కళాశాలకు చేరుకుంది.ఈ కార్యక్రమానికి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని ఫ్లోబస్సు లోని ఐఓటీ, ఏఆర్/వీఆర్, రోబోటిక్స్, ఏఐ, 3డి ప్రింటింగ్ వంటి 16ఆధునిక సాంకేతికతలను తిలకించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీవిద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ మీద అవగాహన కలిగి ఉండటమే కాకుండా నూతన ఆవిష్కరణల దిశగా టెక్నాలజీని ఉపయోగించే స్థాయికి ఎదగాలని అన్నారు.డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం స్ఫూర్తితో ప్రారంభమైన ఈయాత్ర ఆధునిక సాంకేతికతను రాష్ట్రంలోని విద్యార్థులకు చేరవేసి వారికి ఆవిష్కరణశక్తి, శాస్త్రీయ ఆసక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోందన్నారు.ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా సాంకేతికతలను బహిర్గతం చేయడమే కాకుండా విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించి ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా అందిస్తుందన్నారు.విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానంపైన అవగాహన పెంచుకుంటే వారు కేరిర్‌లో ఉన్నతస్థానంలో నిలబడతారన్నారు.అనంతరం సాంఘిక సంక్షేమ పాఠశాల/కళాశాల వంటగదిని, సరుకులని, టాయిలెట్స్ ను కలెక్టర్ పరిశీలించారు.అలాగే వంట గదిలోని పప్పులు, ఇతర వంట సామాను తదితర వాటిని కలెక్టర్ క్షుణ్ణం గా పరిశీలించారు.వంటగదిలో వంటలతయారీ విధానంను చూసి ఆ తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఫ్లోబస్ బృంద సభ్యులు శ్రీజ సోగల, అర్చన నాగపురి, ఎన్.అజయ్ రెడ్డ, దిలీప్‌కుమార్, సాయి సుబ్రమణ్యం,రోహిత్ జలగం, ఫ్లో బస్సు పైలట్ రమేష్ పాల్గొన్నారు.



## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**నూతన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రంధాలయ భవనాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ గ్రంధాలయ భవనానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్ కోసం సింగరేణి అధికారులతో చర్చించి త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదనంగా, గ్రంధాలయంలో పుస్తకాల అమరిక కోసం అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, పుస్తక విభాగం, పత్రికల విభాగాలకు వేర్వేరు పార్టిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే, ప్రస్తుత ప్రాంగణంలో ఉన్న సెల్ టవర్ పక్క నుంచి ప్రధాన గేటు ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి అధికారులతో చర్చించి గ్రంధాలయ ప్రాంగణంలో ఉన్న కర్రను తొలగించే చర్యలు కూడా తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంధాలయ కార్యదర్శి శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాసులు, ఏఈ మహేందర్, గిర్దావర్ రామస్వామి, గ్రంధాలయ సిబ్బంది చంద్రమోళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర కోట్లతో సిసి రోడ్డు అభివృద్ధి నిధులు మంజూరు

**అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క..**

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్.**

**ఏటూరునాగారం రూరల్,జనవరి 29, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ముక్కెర లాలయ్య ఇంటి నుండి సాంబశివరావు ఇంటి వరకు రెండున్నర కోట్లతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు మంత్రి దానసరి అనసూయ సీతక్క కృషితో నిధులు మంజూరు చేయడం జరిగింది. సిసి రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్క కి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ గల్లీ గల్లీకి సిసి రోడ్ల నిర్మాణం కి ఎనలేని కృషిచేసి నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిధులు మంజూరు కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులకు ఎర్రబెల్లి మనోజ్ ధన్యవాదాలు తెలిపారు. ఏటూరునాగారం మండలాన్ని రాష్ట్రస్థాయిలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లి ఆదర్శ మండలం గా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మండలానికి ఇప్పటికే సెంట్రల్ లైటింగ్, ఆర్టీసీ బస్ డిపో, ఫైర్ స్టేషన్, బురద రోడ్లు లేకుండా అనేక గ్రామాలలో గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, సీతక్క కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.



# ఉపాధిహామీ పథకాన్ని పకడ్బందిగా అమలు చేయాలి

గార్ల, జనవరి29 (ప్రభాతవార్త): కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాత్మగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సంబందిత అధికారులు, సిబ్బంది పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా సామాజిక తనిఖీ ప్రిసైడింగ్ అధికారి మధుసూధన్‌రాజు అన్నారు. 16వ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపనులలో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేధికను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జాబుకార్డుల కోసం ధరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధిహామీ కార్డులు మంజూరు చేయడం నిర్లక్ష్యం వహించరాదన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2023 ఏప్రిల్1 నుండి 2024 మార్చి31వరకు మొత్తం 5కోట్ల 41లక్షల 92వేల రూపాయల పనులు చేపట్టినట్లు తనిఖీ బృందం తనిఖీలో భాగంగా తేల్చారన్నారు. ఈనెల17 నుండి 28వరకు మండలంలోని అన్ని గ్రామాలలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.



గ్రామసభలలో వచ్చిన అంశాలను మస్టర్లలో తేడాలను, పనుల నాణ్యతలను, మొక్కలు నాటడంలో లోపాలు, తదితర అంశాలను చదివివినిపించారు. కాగా 3లక్షల 53వేల రూపాయల నిధులు రికవరి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించారు. మండల పరిధిజలోని చిన్నబంజారా తండాలో 23వేలు, సీతంపేటలో 21వేలు, బుద్దారంలో 14వేలు, మర్రిగూడెంలో 27వేలు, పినిరెడ్డిగూడెంలో 120రూ.లు, శేరిపురంలో 1300రూ.లు గోపాలపురంలో 7వేలు, కోట్యానాయక్ తండాలో 13వేలు, సత్యనారాయణపురంలో 7వేలు, మద్దివంచలో 16వేలు, ముల్కనూరులో సుమారుగా 28వేలు, పెద్దకిష్టాపురంలో సుమారు 7వేలు, పోచారంలో 6వేలు, గార్లలో 37వేలు, చిన్నకిష్టాపురంలో33వేలు, పుల్లూరులో 19వేలు, రాజుతండాలో 5వేలు, బాలాజీతండాలో 12వందలు, రాంపురంలో 5వేలు దుర్వినియోగం జరిగినట్లు తనిఖీలో తేల్చారని తెలిపారు. సంబందిత అసిస్టెంట్‌లకు షోకాజు నోటీలు జారి చేయడం, ఆయా గ్రామాలకు చెందిన మాస్టర్లలో, ఎంపిలలో జరిగిన పొరపాట్లను సరిచేసుకోవాలని సంబందిత ఎఫ్‌ఏ, టిఏలకు ఆదేశాలు జారిచేశారు. ఈకార్యక్రమంలో అంబర్స్‌మెంట్ అధికారి ఆదామ్, విజిలెన్స్ అధికారి యాకూబ్, ఏపిఓ సజన్‌స్వరూప్, గ్రామపంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులున్నారు.

## ఆదర్శ ప్రాయుడు తాళ్ళూరి నర్సయ్య

గార్ల, జనవరి29 (ప్రభాతవార్త):



అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆదర్శప్రాయుడు తాళ్ళూరి నర్సయ్య చేసిన పోరాటాలు స్పూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి అన్నారు. నర్సయ్య 10వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల పరిధి బుద్దారం క్రాస్‌రోడ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు బడుగు, బలహీన వర్గాల, గిరిజనుల అభ్యున్నతి, సాగుభూముల, గ్రామాల లోని సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. పార్టి నిబంధనలకు కట్టుబడి పార్టి బలోపేతానికి ఒకవైపు కృషి చేస్తు మరోవైపు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోంటు తుదిశ్వాస వరకు ఎర్రజెండా విడువని మహోన్నతమైన వ్యక్తి అనిఅన్నారు. భాగం లోకేశ్వరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి కార్యక్రమంలో నాయకులు అంబటి వీరస్వామి, బొబ్బా ఉపేందర్, సింగం వెంకటేశ్వర్లు, బట్టు లక్ష్మయ్య, సంద్యా, మోహన్, వశ్య, రమేష్, రాము, భిక్షం, రామయ్య, మల్లయ్య, సర్వర్, ప్రవీణ్, కోటయ్య, సంగు నాగరాజు.సెంట్రింగ్ వెంకటనారాయణ, వెంకన్న, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## గద్దర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

### -ఆర్ఎస్పి ప్రజా సంఘాల డిమాండ్

పర్వతగిరి, జనవరి 29, (ప్రభాతవార్త



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తక్షణమే బండి సంజయ్ భేషరతుగా తెలంగాణ ప్రజలకు గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం కార్యదర్శి మామిళ్ళ చెన్నయ్య యాదవ్ డిమాండ్ చేశారు.సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్యం పరుస్తూ పోరాడిన ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు బండి సంజయ్ చేయడం సిగ్గు చేటుగా ఉంది బిజెపి నాయకులకు హత్య చేసిన గద్దర్‌కు అవార్డు ఇవ్వాలంటూ నిరాధార ఆరోపణ చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.బిజెపి మతోన్మాద చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసునని గాంధీని చంపిన గాడ్సేది బిజెపి చరిత్ర కాదా అని వారు ప్రశ్నించారు.వాస్తవానికి బిజెపిది హత్య రాజకీయ చరిత్రని అన్నారు.గద్దర్‌పై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను మేధావులు కవులు కళాకారులు రచయితలు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజనీతి శాస్త్రవిభాగానికి ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్ ఏసీ బహుకరణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 29 (ప్రభాతవార్త : రాజనీతిశాస్త్ర విభాగంలో నూతనంగా నిర్మిస్తున్న అల్యూమినిహాల్ లో గతంలో హెచ్‌ఓడీగా పనిచేసిన ప్రస్తుత ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్ ప్రొ వల్లూరి రాంచదర్ కాకతీయ యూనివర్సిటీ వీసీ, ఆదేశం మేరకు ఎస్‌డీఎల్‌సీఈ తరపున ఒక ఏసీ బహుకరించడం జరిగింది. ఇదేకాకుండా ఈ డిపార్ట్మెంట్లో నేను హెడ్‌గా పని చేసినందుకు గత సమావేశంలో నేను ప్రకటించినట్లు నా వ్యక్తిగతంగాకూడా అల్యుమ్ని హాలుఅభివృద్ధికోసం ఆర్థికసహాయం అందిస్తానని రాబోయే కాలంలో డిపార్ట్మెంట్ అభివృద్ధికోసం అన్నిరకాల సహాయ సహకారాలు నా తరఫున ఉంటాయని తెలియజేశారు. ఈసందర్భంగా విభాగం అధిపతి డీఆర్ సంకినేని వెంకట్, బి.కృష్ణయ్య బీఓఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు వి. సత్యనారాయణ, వి.నాగరాజు యూనివర్సిటీ వీసీ రిజిస్ట్రార్ ప్రొ వి రామచంద్రం లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బైక్ ర్యాలీ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 29 (ప్రభాతవార్త : విశ్వవిద్యాలయంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగానే క్రమబద్ధీకరించాలని కోరుతూ స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కోఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు నుండి రెండవ గేటు తర్వాత అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కోఆర్డినేషన్ కమిటీ నేతలు డా.మాదాసి కనకయ్య, డా.బి.సతీష్, డా.శ్రీధర్ కుమార్‌లోద్, డా.సాదురాజేష్,డా. జలసత్య తదితరులు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో అన్ని విభాగాల్లో మెజారిటీగా కాంట్రాక్ట్ అధ్యాపకుల విద్యా బోధన చేస్తున్నారని, వారికి బేసిక్+డీఏ+హెచ్ఆర్ఏ+3 ఇంక్రిమెంట్‌తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. కాంటాక్ట్ అధ్యాపకులకు న్యాయంచేయాలని చూస్తే మాత్రం వర్సిటీలను స్తంభింప చేస్తామని, మా విషయం తేల్చిన పిమ్మటనే రెగ్యులర్ రిక్రూట్మెంట్ చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. గతప్రభుత్వాల విధానాల మూలంగా యూనివర్సిటీలో సంక్షోభంలోకి నెట్టబడ్డాయని, అందులో భాగంగానే కాంట్రాక్ట్ అధ్యాపకులుగా చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నామని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము సమానపనికి సమాన వేతనం అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డా.సిహెచ్ నాగేశ్వరరావు, డా. శ్రీనివాస్, డా. నాగయ్య, డా. ప్రసాద్, డా. సంగీత్, డా. సూర్యనారాయణ,డా. తూర్పటి వెంకటేష్,డా.మధుకర్, డా.రఘువర్ధనరెడ్డి, డా. చంద్రశేఖర్,డా. శ్రీధర్రావు, డా.వెంకటేశ్వర్లు, నైచదులాల్, డా. కవిత, డా. స్వప్న, డా. రాధిక, డా. రమాదేవి, డా. సునీత,డా. కల్పన, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరామదండు ఆద్వర్యంలో అమవాస్య అన్నప్రసాద పంపిణి

గార్ల, జనవరి29 (ప్రభాతవార్త):



శ్రీరామదండు 108 కమిటి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ రామాలయం, పుట్టకోట రామాలయంలో బజారులో భక్తులకు అమావాస్య అన్నప్రసాదాన్ని పంపిణి చేశారు. ఈసందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతు శ్రీరామదండు 108కమిటి ఆధ్వర్యంలో 8వనెల అమావాస్య అన్నదానాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు కమల్‌కుమార్ అగ్రవాల్, కట్టా రమేష్, కొడుమూరి రాకేష్, కుసుమూరి పూర్ణచందర్, తాళ్ళూరి లక్ష్మీనర్సు, లక్ష్మీశెట్టి శ్రీనివాస్, గుగ్గిలం శ్రీనివాస్, తదితరులున్నారు.

## సంతృప్తితో కూడిన ఉద్యోగ విరమణ ఆనందదాయకం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 29 (ప్రభాతవార్త : సంతృప్తితో కూడిన ఉద్యోగ విరమణ ఆనందదాయకం" అని కాకతీయ విశ్వవిద్యాలయ ఫైనాన్సు ఆఫీసర్ తోటరాజయ్య అన్నారు. విశ్వవిద్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఓ.సారయ్య జనవరి 31న ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా, విశ్వవిద్యాలయ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సుజాత ఆధ్వర్యంలో, విశ్వవిద్యాలయ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ విరమణతో ఉద్యోగి తన తదుపరి జీవితంలో మంచి ఆరోగ్యకరమైన జీవన విధానం, సానుకూల దృక్పథం, మంచి ఆహారపు అలవాట్లతో సుఖవంతమైన జీవన విధానం కొనసాగించాలని కోరారు, సారయ్య దంపతులను శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో జి 29 ఉద్యోగులు, గెజిటెడ్ ఉద్యోగుల పాల్గొన్నారు.

## నేవీ సైనికుని భౌతిక దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

*హసన్ పర్తి, జనవరి 29,ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధి లోని



హసన్ పర్తి గ్రామానికి చెందిన ఆకుల వంశీకృష్ణ (ఇండియన్ కోస్ట్ గార్డ్ ) నేవీ సైనికుడిగా పనిచేస్తూ, గుజరాత్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు బుధవారం మృతుడి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసినాడు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనుపర్తి కిరణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నేవీ అధికారులు,వంశీకృష్ణ బందుగణం ఉన్నారు.

## చోరీ అయిన టూ వీలర్ ను ఓనర్ కు అప్పగించిన పోలీసులు

**పట్టుకున్న కానిస్టేబుల్ ను అభినందించిన సిఐ రామకృష్ణ**

*వ్లరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త*

ఇంటి ముందు పెట్టుకొన్న టూవీలర్ హీరో హోండా గ్లామర్ బండి చోరీకి గురైంది. ఆ బండిని దొంగిలించిన దొంగలు వరంగల్ హనుమాన్ జంక్షన్ వద్ద పార్క్ చేసి పోయారు. అదే జంక్షన్ లో విధులు నిర్వర్తిస్తున్న




వరంగల్ ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్ (పిసి నంబర్ 3853)కుటి ఎస్ 03 ఈ డి 4124 గ్లామర్ వెహికిల్ అనుమానాస్పదంగా కన్పించింది. వెంటనే వెహికిల్ నంబర్ ఆధారంగా బండి ఓనర్ మొబైల్ నంబర్ తెలుసుకొని ఫోన్ చేశాడు. హసన్ పర్తి మండలం లో ముచ్చర్ల గ్రామానికి చెందిన బిళ్ళ అనిల్ స్పందించి తన ఇంటి ముందు వెహికల్ పెట్టుకోగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన బైక్ దొంగిలించారని చెప్పాడు. బండి దొరికిందని వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వచ్చి తీసుకెళ్లామని ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్ చెప్పాడు. వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ సదరు బండి ఓనర్ అనిల్ కు అప్పగించారు. చోరీకి గురైనా బండిని దొరక పట్టడంలో చురుకైన పాత్ర వహించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్ నుట్రాఫిక్ సిఐ రామకృష్ణ అభినందించారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి తీరుతాం ఎమ్మెల్యేలు నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని జర్నలిస్టులకు ఇచ్చే ఇళ్ల స్థలాల విషయంలో చిత్తశుద్ధితో ఉన్నామని వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.బుధవారం వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు కె ఆర్. నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డిలను ఇటీవల ఎందుకైనా నూతన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (బీ. 143),హనమకొండ జిల్లా కార్యవర్గం ఎమ్మెల్యేలను కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా వారు గ్రేటర్ వరంగల్ పరిధిలోని జర్నలిస్టులకు చాలా కాలం నుండి పిన్నుగానే ఇళ్ల స్థలాలు గాని పెండింగ్లో ఉన్నాయని ఇప్పటికైనా వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో, ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో వరంగల్ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశరని, కానీ సుప్రీం కోర్టు తీర్పుతో ఒక్కసారిగా ప్రక్రియ నిలిచిపోయిందని వాపోయారు.సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ మరో రూపంలోజర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. యూనియన్ నాయకులను శాలువాలతో సత్కరించారు.



## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం చరిత్ర ఘట్టం...

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు..**

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*



మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్లో మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేసి అనంతరం మీడియాతో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు మాట్లాడుతూ.తెలుగు రాష్ట్రాలలో మాదిగ కులాస్థలకు చేసిన సేవలు గణనీయమని ఏబిసిడిల వర్గీకరణ క్నోస ఎన్నో అవమానాలు ఎన్నో అవరోధాలు.ఎదుర్కొని చరిత్ర ఘట్టాలను రాసిన మందకృష్ణ మాదిగ కు ఈ అవార్డు రావడం మాదిగ కులాస్తులకు దక్కిందని సందర్భంగా అన్నారు.. అలాగే జులై 7న 1,లక్ష డప్పులతో హైదరాబాద్ ప్రాంతాన్ని చుట్టుముట్టే కార్యక్రమాన్ని మందకృష్ణ మాదిగ చేపట్టే ఈ ఉద్యమాన్ని ఉద్యమ చరిత్రగా ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన ప్రతి ఒక్క డప్పు సప్పులతో రావాలని ఈ సందర్భంగా మేకల చేరాలు మీడియా ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ సంఘ నాయకులు దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు..

## వీధి పిల్లల్ని బడిలో చేర్చిన వైనం

**సీసాలు ఏరుకునే వీధి పిల్లలు....**

**పుస్తకాలు పట్టుకునే విద్యార్థులుగా మార్చాడు నాడు కానిస్టేబుల్... నేడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు**

*భీమదేవరపల్లి జనవరి 29 ప్రభాతవార్త:*

వీధి పిల్లలను బడిలో చేర్చిన వైనం ఇది... వీధి పిల్లలు నిత్యం మందుబాబులు వదిలిన ఖాళీ సీసాలను సేకరిస్తూ కడుపు నింపుకోవడం దినచర్యగా మారింది... భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి సంపత్ తన కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి 2024 డీఎస్సీలో ఎంపికై గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు. గత వారం రోజుల గా మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ గద్దె పరిసర ప్రాంతాల్లో మందుబాబులు వదిలేసిన కాళీ సీసాలను సేకరిస్తున్న వీధి పిల్లలను గమనిస్తూ వారిని ప్రశ్నించగా సీసాల సేకరిస్తేనే మాకు పూట గడుస్తుందని అనడంతో కలత చెంది వీధి పిల్లల తల్లిదండ్రులను ఆశ్రయించి కౌన్సిలింగ్ ఇచ్చి విద్య తో పిల్లల జీవితాలు ఉజ్వల భవిష్యత్తుకు మారుతుందని చెప్పి వీధి పిల్లలను భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాలలో వారికి కావలసిన పుస్తకాలను బ్యాగులను తన సొంత ఖర్చులతో అందించి చేర్పించారు. ఖాళీ సమయం దొరికితే ప్రతి వ్యక్తి ప్రైవేట్ వ్యాపారాలు అయినా రియల్ ఎస్టేట్ చిట్ ఫండ్స్ తదితర వ్యాపకాలతో బిజీగా ఉండే ఈ కాలంలో ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆదర్శంగా నిలిచాడు. ప్రభాతవార్తతో మాట్లాడుతూకానిస్టేబుల్ ఉద్యోగంలో లేని ఆనందం మంచి విద్యాబోధన అందించాలని సంకల్పంతో ఉపాధ్యాయ వృత్తిలో పొందాలని కోరికని సంపత్ అన్నారు



## రేగూరి విజయపాల్ రెడ్డి ని పరామర్శించిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

*పరకాల జనవరి 29 (ప్రభాత వార్త )*

పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి



తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం ఆయన నివాసంలో చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, స్వేరో నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రయాగరాజ్ లో నది స్నానం చేసిన వీసం

*హసన్ పర్తి, జనవరి 29,ప్రభాతవార్త.*

యూపీలోని ప్రయోగరాజు లోని మహా కుంభ మేళా సందర్భంగా త్రివేణీ సంఘం లోబుధవారం నదీ స్థానం ఆచరించిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి రెడ్డి. ఆయనతో పాటు నాయకులు



తోకల రాజేందర్ రెడ్డి, వట్టే శ్రీకాంత్ రెడ్డి, కొమాండ్ల సతీష్ రెడ్డి, జితేందర్ తదితరులు నది స్నానం ఆచరించారు.ఈ సందర్భంగా వీ సం సురేందర్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా,పేదప్రజలకుకు అందించుటకు కావలసిన బలాన్ని ఇవ్వాలని భగవంతుణ్ణి వేడుకున్నట్లు సురేందర్ రెడ్డి తెలిపాడు.

## 60 లీటర్ల గుడుంబా స్వాధీనం.ఎస్సై జక్కుల పరమేష్.

*శాయంపేట జనవరి 29 ప్రభాతవార్త:*

60 లీటర్ల గుడుంబాను, ఒక ద్విచక్ర వాహనం,ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలం కొప్పుల గ్రామ శివారులో ప్రభుత్వం నిషేధిత గుడుంబాను రవాణా చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు దాడలు నిర్వహించగా గంగిరేణిగూడెం కు చెందిన అజ్మీరా రాజు s/o దేవుల, గుగ్లోత్ రాజు s/o మాన్యలను అరెస్ట్ చేసి వారివద్ద నుండి 60 లీటర్ల గుడుంబా తో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు దీని విలువ సుమారు 50 వేలు ఉంటుందని ఎస్సై తెలిపారు.పట్టుబడ్డ గుడుంబాను పరకాల ఎక్సైజ్ పోలీసులకు అప్పగించాలని వెల్లడించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసిన లేదా విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సైతోపాటు పోలీసులు వెంకట్రామ్ నాయక్ ,శ్రీనివాస్, శ్రీధర్ ఉన్నారు.



## కొత్తపెల్లి వాసికి పదోన్నతి సన్మానించిన స్నేహితులు

భీమదేవరపల్లి జనవరి 29 ప్రభాతవార్త:
కొత్తపల్లి గ్రామస్తుడైన రషీద్ కు జిల్లాలో పదోన్నతి లభించింది.



బుధవారం రోజున కొత్తపల్లి గ్రామానికి చెందిన రషీద్ పట్టు పరిశ్రమ శాఖలో డైలీ లేబర్ గా ఉద్యోగంలో చేరి అంచలంచలుగా తన క్రమశిక్షణతో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ కరీంనగర్ జిల్లా లో పదోన్నతి సాధించడంతో కొత్తపల్లి గ్రామస్తులైన మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ తెలంగాణ ఉద్యమకారుడు రాఘవ రమేష్ లింగస్వామి నాగుల మహేష్ చంద్రశేఖర్ రెడ్డి రషీదును సన్మానించారు

## ఏనుమాముల మార్కెట్ కమిటీ నియామకం

### చైర్మన్ గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్ గా బండి జనార్ధన్

### 18 మందితో పూర్తి స్థాయి కమిటీ

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త
వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. చైర్మన్ గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్ గా బండి జనార్దన్




తో పాటు మొత్తం 18 మందితో పూర్తి స్థాయి కమిటీనీ నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా గాదరబోయిన రవి, దనేకుల రాంబాబు, చల్లా వాసుదేవ రెడ్డి, గొడుగు భిక్షపతి, బాధవత్ నరసింహ నాయక్, ఆకుల రుద్రప్రసాద్, బొడ్డు ప్రదీప్ కుమార్, కత్తి సంపత్, ఎండీ సబీరా, అప్ప నాగరాజు, దుగ్యాల గోపాల్ రావు, గజ్జెల శ్యామ్ సుందర్ తో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి, ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్, ఏడీఏ వరంగల్, గ్రేటర్ వరంగల మేయర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ కాలపరిమితి రెండేళ్ల పాటు వుంటుంది..

## కేడిసిసి బ్యాంక్ లో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాచెక్ అందజేత.....

ప్రభాత వార్త ఏల్కతుర్తి
మండల కేంద్రంలో కేడీసీసీ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి ద్వారా రు.2,00,000 భీమా చెక్కును నామినీకి విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ బ్యాంక్ మేనేజర్ మంద స్రవంతి కలిసి అందజేసినట్లు వారు మీడియాకు తెలిపారు ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం మరణించిన చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్ కే డి సి సి బ్యాంకులో ఖాతాదారుడుగా ఉండి ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ చేసి ఉన్నందున ఖాతాదారుడు మరణించడం వలన అతని భార్య అయిన హింగే పద్మకి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్

ఐనవోలు,ప్రభాతవార్త
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ అన్నా రు.బుధవారం మండ లకేంద్రంలోని కస్తూర్బా బాలిక ల విద్యాలయంలో నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలో తాలుక స్థాయి యువజన క్రీడోత్స్ వాల ముగింపు కార్య క్రమం నిర్వహించారు.కార్య క్రమానికి ముఖ్య అతిథులు గా ఎస్సై శ్రీనివాస్,ఎంఈఓ ఆనంద్ హాజరై



యువజన క్రీడ ఉత్స వాల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశా రు.వాలీబాల్ పురుషుల వి భాగంలో పున్నెలు గ్రామాని కి మొదటి బహుమతి ప్ర ధానం చేశారు.రెండో బహు మతి ఎంజెపికి ఇచ్చారు. అదేవిధంగా కబడ్డీ మహిళా విభాగంలో భాగంగా ఐనవో లు స్తూర్బా కళాశాల విద్యా ర్థులకు మొదటి బహుమతి అందజేయగా రెండో బహు మతి ఐనవోలు మహిళా సంఘాలకు రావడం జరిగిం ది.రన్నింగ్,షటిల్ సింగిల్లో ఐనవోలు ఎంజెపికి ఐనవోలు విద్యార్థికి రావడం జరిగింది. అనంతరం యువతను ఉద్దే శించి ఎస్ఐ శ్రీనివాస్ మాట్లా డుతూ యువత క్రీడల్లో రా ణించాలని మానసిక ఉల్లా సానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడల్లో రాణించిన వ్యక్తులను స్ఫూర్తి దాయ కంగా తీసుకొని భవిష్య త్తులో గొప్ప స్థాయికి వె ళ్లాలని అన్నారు.ఈ కార్య క్రమంలో జాతీయ యు వజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఐనవోలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెం కటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ సునీత, గ్రామ మాజీ ఉ పసర్పంచ్ అడ్డగుడివినతీష్, యువజన నాయకులు కొ త్తూరు సునీల్, చిన్న పెల్లి రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## అరుణోదయ సాంస్కృతిక సమైఖ్యల తెలంగాణ రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయండి : ఇడంపాక శ్రీశైలం

కొత్తగూడ జనవరి 29 ప్రభాత వార్త
గత 50 సంవత్స రముల నుండి సుదీర్ఘకాలంగా ప్రజా కళలను సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుతూ.... కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అంటూ భూమి భుక్తి విముక్తి కోసం, విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం నుండి నక్సల్ బరి శ్రీకాకుళం గోదావరిలో ప్రతిఘటన పోరాటాల వరకు అరుణోదయ సాంస్కృతిక సమైక్య విప్లవ ఉద్యమంలో భాగస్వామ్యమై ఆట పాట మాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ విప్లవ కార్యోన్ముఖులను చేసి అసమాన త్యాగాలు చేసిన చరిత్ర అరుణోదయ సాంస్కృత సమైక్య ఫిబ్రవరి 5వ తేదీన సూర్యపేట పట్టణ కేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ల విలీన సభ నిర్వహించడం జరుగుతుందని ఇడంపాక శ్రీశైలం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం అన్నారు.బూర్జువా భూస్వామ్య సామ్రాజ్యవాద విష సంస్కృతి నశించాలని ప్రజా కలలకు హారతి పడుతూ ఫిబ్రవరి 5న సూర్యాపేటలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమైక్య విలీన సభను కళాకారులు, కవులు, రచయితలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క విలీన సభకు ముఖ్య వక్తలుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కాసిం,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్, ఆవునూరి మధుల తో పాటు తదితరులు ప్రసంగిస్తారని అన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి...

### మృతుని నివాసానికి తండోపతండాలుగా చేరుకున్న గ్రామస్తులు...

.ప్రభాత వార్త ఏల్కతుర్తి
మండలంలోని దామెర గ్రామానికి చెందిన పోలు రవి (జీన్స్ టైలర్) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వివరాలకు వెళితే రవి కుమారైను ప్రతిరోజు ఉదయం ఎస్ఆర్ యూనివర్సిటీ కాలేజీ కి తన బైక్ పై దించి మళ్లీ సాయంకాలం తీసుకు వస్తున్నారు అదే క్రమంలో ఎల్కతుర్తి లోని తాసిల్దార్ కార్యాలయానికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో పంది ఎదురుగా వచ్చి స్కిడ్ అయి పడిపోగా కుమారై కు స్వల్ప గాయాలు కాగా పోలు రవికి తీవ్ర గాయాలుకాగ గమనించిన స్థానికులు 108 ను పిలిపించి ఎంజీఎంకు తరలించి వైద్య పరీక్షలు చేస్తున్న క్రమంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతునికి కుమారుడు కుమార్తె భార్య ఉన్నారు. మృతు కి గల కారణాలు స్థానిక పోలీస్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు....

## టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

రఘునాథపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి ప్రజాదరణ పెరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని పార్టీ రఘునాథపల్లి మండలఅధ్యక్షులు బొక్క రామచంద్రయ్య(చంద్రబాబు) అన్నారు.



బుధవారం వెల్ది గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమం విజయవంతం జరుగుతుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ నేటి కాంగ్రెస్ పాలనను చూసిన ప్రజలు తిరిగి, టీడీపీ వైపు వస్తున్నారని. సుదీర్ఘ కాలం సీఎంగా పనిచేసి అపార అనుభవం కలిగిన చంద్రబాబు నాయడు ఏపీలో ముఖ్యమంత్రిగా, టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఉండడం, తెలంగాణాలో సైతం పార్టీ సభ్యత్వంపై దృష్టి పెట్టడంతో ప్రజలు ముందుకు వచ్చి, సభ్యులుగా చేరుతున్నారన్నారు. ప్రజాస్పందన చూస్తుంటే తెలంగాణలోసైతం టీడీపీకి పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండి జహంగీర్, ఎడ్ల మల్లేష్, మండలప్రధాన కార్యదర్శి కొంగరినర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు ఎదగాలి

బచ్చన్నపేట, జనవరి 29 ప్రభాతవార్త :
శ్రద్దగాచదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని లయన్స్‌క్లబ్ 32ఎఫ్ జిల్లా జీఎస్టీ కో ఆర్డినేటర్ లయన్ రమణారెడ్డి అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట తరపున లయన్స్ క్లబ్ 32ఎఫ్ జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్




లయన్ రమణారెడ్డి, బోర్డుఆఫ్ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, పూర్వ జిల్లా రీజియన్ చైర్మన్ ఇదులకంటి ప్రతాప్‌రెడ్డి, పూర్వజోనల్ చైర్పర్సన్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పడమటి కేశ్వాపూర్, కట్కూర్ గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షాప్యాడ్, ఆల్ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడుపాలి

నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త
ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడుపాలని స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో వరంగల్ జిల్లా పోలీస్ కమీషనరేట్ ఆదేశానుసారం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడిపి తమ ప్రాణాలను సంరక్షించుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, వాహనదారులు, పాల్గొన్నారు.

## పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

*పరకాల జనవరి 29 (ప్రభాత వార్త )*

ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్



ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలు, 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామ, వార్డు సభలను నిర్వహించి ప్రజలకు తీర్చలేని ఆశలు పెడుతూ నిరాశకు గురి చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు, అధికారులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఇవ్వాలని నిరంజన్ డిమాండ్ చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలను అమలు చేస్తున్నామంటూ మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఆశలు కలిగిస్తోందని ఎద్దేవా చేశారు. కొత్తగా ఇస్తామంటున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రైతు భరోసా పథకాలు ఇప్పట్లో వచ్చే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. కేవలం ప్రచారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వార్డు సభలను నిర్వహించిందన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేసే వరకు బీజేపీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని గాజుల నిరంజన్ స్పష్టం చేశారు.

## చేసిన సేవలే గుర్తుండిపోతాయి

### మున్సిపల్ కౌన్సిలర్ల సేవలు అమోఘం

### మార్కెట్ మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి

*పరకాల జనవరి 29 (ప్రభాత వార్త )*

ప్రజలకు మనం చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని, పరకాల మున్సిపల్ కౌన్సిలర్ల సేవలు అమోఘమని మార్కెట్ మాజీ డైరెక్టర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్క చిరంజీవి అన్నారు. పరకాల పట్టణంలో టిఆర్ఎస్ కౌన్సిలర్ల పదవి విరమణ సందర్భంగా శాలవాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ మనం చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కౌన్సిలర్లు పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండి సేవలు అందించాలని గుర్తు చేశారు.ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా పక్షంలో ఉన్నా నిత్యం ప్రజల మధ్య ఉండేలా వ్యవహరిస్తే భవిష్యత్తులో చక్కటి నాయకులుగా ఎదుగుతారని అన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్య ఉంటే ఎప్పుడూ ఆదరణ ఉంటుందని అన్నారు. ఐదు సంవత్సరాలు కౌన్సిలర్లుగా మున్సిపల్ పరిధిలో సేవలు అందించి వీడ్కోలు పొందుతున్నారని, రాజకీయాలలో ఐదు సంవత్సరాలు ఉండి వీడ్కోలు తీసుకోవడం సహజమేనని, తిరిగి విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పాలనలో మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి సహకారంతో, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పరకాల పరిధిలోని వార్డుల అభివృద్ధి , వంద పడకల ఆసుపత్రి దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్,డిగ్రీ కళాశాల,మోడల్ మార్కెట్, మినీ స్టేడియం, పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం, ఐసిడిఎస్ నూతన భవనం, రిజిస్ట్రేషన్ కార్యాలయం నూతన భవనం, దళిత బంధు, గృహలక్ష్మి, సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లాంటి పలు అభివృద్ధి కార్యక్రమంలతో, పాటు బిఆర్ఎస్ పార్టీ నిర్మాణం, కార్యకర్తలకి, ప్రజలకి అనునిత్యం అందుబాటులో ఉంటూ, ఎవరి స్థాయిలో వారు తమ తమ ప్రాధాన్యతను నేటి వరకు కాపాడుకోవడం ఎంతో ఆనంద దాయకమన్నారు. భవిష్యత్తులో పరకాల పట్టణ ప్రజల ఆదరాభిమానాలు పొంది మరింత ఉన్నత పదవులు, అధిరోహించాలని కోరుకుంటున్నా అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి,కౌన్సిలర్లు దామెర మొగిలి, అడప రాము, పాలకుర్తి గోపి, బండి రమాదేవి సారంగపాణి,శనగరపు రజిని నవీన్, గొర్రె స్రవంతి రాజు, కోఆప్షన్ సభ్యులు ఫాతిమా హమీద్, షబ్బీర్ ఆలీ, పాడి భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేష్

*పరకాల జనవరి 29 (ప్రభాత వార్త )*

రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై గ్రౌండింగ్ అకౌంట్ లో ఉన్న డబ్బులను జిల్లా కలెక్టర్ల అకౌంట్లలో ఉన్న డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దళిత బంధు సాధన సమితి



పక్షాన స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కోకిల మహేష్ తెలిపారు. బుధవారం నాయకులతో కలిసి మాట్లాడుతూ గత 13 నెలలుగా ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపే విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారులు కూడా అండగా ఉంటారని కాపాడుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతామని తెలిపారు. రెండో విడత ద్వారా ఎంపికైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి లబ్ధిదారులకి జిల్లా కలెక్టర్ల అకౌంట్ లో ఉన్న డబ్బులను తక్షణమే షరతులు లేకుండా వారి అకౌంట్లో జమ చేయాలని కోకిల మహేష్ కోరారు. రాష్ట్ర బృందం ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, మంత్రులను కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని, ఈ ఉద్యమానికి సహకరించిన రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు,మేధావులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, ఎనగందుల మొగిలి, పరకాల నియోజకవర్గం దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు ఏకు కార్తీక్, కోట ప్రమోద్, అన్వేష్, కోడెపాక భాస్కర్, తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, కోడపాక రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

## యశిక రకం విత్తనాలతో అధిక దిగుబడి.

### క్షేత్ర ప్రదర్శన నిర్వహించిన శ్రీ రామ సీడ్స్ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి

*పరకాల, జనవరి 29,(ప్రభాత వార్త )*

పరకాల మండలం లోని వెల్లంపల్లి గ్రామంలో శ్రీ రామ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు తమ కంపెనీ యశిక హైబ్రిడ్ మిరప రకాన్ని సాగు చేసిన రైతు కొత్తపల్లి కిషన్ వ్యవసాయ క్షేత్రం లో రైతు పదర్శన




నిర్వహించారు. శ్రీ రామ సీడ్స్ కంపెనీ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి రైతులతో మాట్లాడుతూ శ్రీ రామ రకం విత్తనాలను ఎంపిక చేసుకొని పంటలు సాగు చేయడంతో అధిక దిగుబడి పొంధవచ్చునని, కొత్తపల్లి కిషన్ శ్రీ రామ సీడ్స్ కంపెనీ యశిక మిరప రకం విత్తనాలను సాగు చేసారని తెలిపారు. శ్రీ రామ సీడ్స్ కంపెనీ ఎటువంటి వాతావరణ పరిస్థితుల నైనా తట్టుకుంటుందని. తెగుళ్ల బెడద ఉండదని, దీంతో రైతులకు పెట్టుబడి తక్కువ అవుతుందన్నారు. పెట్టుబడి భారం తగ్గి అధిక దిగుబడి పొందవచ్చని, తక్కువ శ్రమతో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో శ్రీ రామ సీడ్స్ కంపెనీ రకం మిరపకాయలకు మంచి ధర పలుకుతున్నట్లు శ్రీ రామ సీడ్స్ కంపెనీ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి తెలిపారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనలో సుమారు 500 రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సెల్స్ ఆఫీసర్స్ చిరంజీవి, సంపత్, రామకృష్ణ, పవన్ రెడ్డి, మోహన్ జీ, డిస్ట్రిబ్యూటర్లు, రైతులు పాల్గొన్నారు.

## లక్కమారి కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*పరకాల, జనవరి 29, (ప్రభాత వార్త )*

పరకాల మండల లక్క మారి కాపు కమిటీ అధ్వర్యంలో రూపొందించిన లక్కమారి కాపు సంఘం క్యాలెండర్ ను బుధవారం పోచారం గ్రామంలో



జిల్లా సహాయ కార్యదర్శి పెండ్లి రవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల లక్కమారి కాపు కమిటీ గౌరవ అధ్యక్షుడు పెండ్లి బాపు రెడ్డి,అధ్యక్షుడు పెంతల మధుకర్, ఉపాధ్యక్షుడు కూస రాయమల్లు, పెండ్లి జనార్ధన్,పెంతల రాజిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి తోట ప్రసాద్, కోశాధికారి ముస్కు లింగమూర్తి, గౌరవ సలహాదారులు కొనుకటి రఘుపతి, అనుముల రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కూస జనార్దన్, గోనె వీరన్న, తోట రాజిరెడ్డి, పెండ్లి శ్రీను, కొనుకటి భిక్షపతి, గోనె చెన్నారెడ్డి, కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన నాగూర్ల

*పరకాల, జనవరి 29,(ప్రభాత వార్త )*

పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు



రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం వెంకటరెడ్డి చిత్రపటానికి తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అరె సంక్షేమ సంఘం నాయకులు జెండా రాజేష్, మారుడోజు రాంబాబు, కౌడకాని నరసింగరావు, హింగే భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో స్థానిక విత్తనాలు నాటాలి

### ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

*పరకాల జనవరి 29 (ప్రభాత వార్త )*

నర్సరీలలో ఖాళీ బ్యాగులు వెంటనే స్థానికంగా దొరికే విత్తనాలు నాటాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తెలిపారు. బుధవారం మండలంలోని పైడిపల్లి, నాగారం, లక్ష్మీపురం, వెంకటాపురం , హైబోత్ పల్లి గ్రామాలలో ఏపీఓ ఇందిర తో కలిసి పర్యటించి నర్సరీలు, అంగన్వాడీ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో ఇప్పటి వరకు మొలకెత్తకుండా ఖాళీగా ఉన్న బ్యాగులలో స్థానిక విత్తనాలు, పూలు, కూరగాయల విత్తనాలు నాటాలని ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు సమయానికి ఆహారం ఇస్తున్నారా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు సరఫరా చేస్తున్నారా లేదో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు దినేష్, రిజ్వానా ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల, చిరంజీవి, బాబు, సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

